E:mail:prajamantalu@gmail.com
www.prajamantalu.com
ప్రజా మంటలు
సంపుటి : 4 సంచిక : 112
తెలంగాణ కీలక దినపత్రిక
పేజీలు - 8 వెల- రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
శనివారం 14, అక్టోబర్-2023

ఉపాధ్యాయ నియామక పరీక్షలు వాయిదా

3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

తెలంగాణ ఎన్నికలపై ఈసి ప్రత్యేక దృష్టి

- అధికారుల తీరుపై ఫిర్యాదుల వెల్లువ
- పలువురు అధికారుల బదిలీతో కొత్తవారి నియామకం
- హైదరాబద్ సిపి మినహా కొత్తగా ఎస్పీల నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్,అక్టోబర్13 : తెలంగాణ ఎన్నికల పై కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది. ఎన్నికల కోడ్ అమలవుతున్న అక్టోబర్9వ తేదీ నుంచి ఈరోజు ఉదయం వరకు భారీగా నగదు పట్టుకున్నారు. దాదాపు 20,నుండి 25కోట్లకు పైగా సీజ్ చేశారు. షెడ్యూల్ విడుదల అయిన నాలుగు రోజుల్లోనే కోట్లాది రూపాయలు పట్టుబడటంతో ప్రత్యేక నిఘా పెట్టింది. ఎన్నికల నాటికీ డబ్బు పంపిణీ భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం ఉండటంతో ప్రత్యేక బలగాలను తెలంగాణ రాష్ట్రానికి సీఈసీ పంపించింది. మరోవైపు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసీ ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ సీపీ మినహా అన్ని పోస్టులకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం పంపిన ప్యానల్ నుంచి అధికారులను ఈసీ ఎంపిక చేసింది.

యాదాద్రి కలెక్టర్‌గా హనుమంత్, నిర్మల్ కలెక్టర్‌గా ఆశీష్ సంగ్వాన్, రంగారెడ్డి కలెక్టర్‌గా భారతీ హోలీకేరి, మేడ్చల్ కలెక్టర్‌గా గౌతం, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీ ప్రసాద్, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శిగా సునీల్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్‌గా జ్యోతి బుద్ధ ప్రకాశ్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా క్రిస్టినా నియామకం అయ్యారు. నారాయణపేట ఎస్పీగా యోగేష్ గౌతమ్, కిరణ్ ప్రభాకర్ – భూపాలపల్లి ఎస్పీ,. రాహుల్ హెగ్డే – సూర్యాపేట ఎస్పీగా నియమితులు అయ్యారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికే షన్ వచ్చేసింది. నవంబరు 30న పోలింగ్, డిసెంబరు 3న ఫలితాలు వెల్లడికానున్నాయి. కొందరు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఓ పార్టీకి అనుకూలంగా

మిగతా 2లో..

చంద్రబాబు క్వాష్ పిటిషన్ విచారణ

- 17కు వాయిదా వేసిన సుప్రీం ధర్మాసనం
- అంగళ్లు కేసులో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు

2లో..

ప్రతి ఒక్కరిలో అపారమైన నైపుణ్యాలు దాగి ఉంటాయి

- వాటిని గుర్తించగలిగితే అద్భుత విజయాలు
- సెంట్రల్ వర్సిటీ 23వ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళిసై

హైదరాబాద్,అక్టోబర్13 : హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీలో నిర్వహించిన 23వ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్ తమిళిసై హాజర య్యారు. వర్సిటీ నుంచి పట్టా పొందిన విద్యార్థులందికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరిలో అపారమైన నైపుణ్యాలు దాగి ఉం టాయని.. వాటిని గుర్తించగలిగితే అద్భుత విజయాలు సాధించవ చ్చని గవర్నర్ తమిళిసై అన్నారు. మార్కుల కోసం

మిగతా 2లో..

జగిత్యాల ఎస్పీగా సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజా మంటలు) : జగిత్యాల ఎస్పీగా సన్ ప్రీత్ సింగ్ నియామకం అయ్యారు. ఇటీవల రిలీవ్ అయిన ఎగ్గిడి భాస్కర్ తాత్కాలిక ఇన్చార్జిగా అదనపు ఎస్పీ ఆర్ ప్రభాకర్ రావుకు చార్జీ రిఇలివ్ అయ్యారు. శుక్రవారం ఎన్నికల కమిషన్ జగిత్యాల జిల్లా ఎస్పీగా సన్ ప్రీత్ సింగ్ ను నియమించారు.

ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగడానికి మీడియా సహకారం అవసరం

జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజా మంటలు) : అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరగడానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారు సహకరించాలని, సి–విజిల్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్ర వారం రోజున సాయంత్రము సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోనీ ప్రజలకు సి విజిల్ యాప్ పై విస్తృత అవగాహన కల్పించాలని, జిల్లాలో ఎక్కడ అయిన అక్రమ మద్యం, డబ్బు, సరుకుల పంపిణీ, రవాణా జరిగినపుడు సాధారణ ప్రజలు కూడా సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుని సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. 50 వేల రూపాయలకు మించి ఆధారాలు లేని డబ్బులను పరిశీలించి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. 10 లక్షలకు పైన ఉన్న డబ్బుకు సంబంధించి ఇన్ కం టాక్స్ శాఖ అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఫోటో లేదా వీడియో, ఇతరత్రా ల ద్వారా ఫిర్యాదును యాప్ ద్వారా పంపవచ్చని తెలిపారు. అట్టి సమాచారం మేరకు సమీపంలోని ఫ్లయింగ్ స్వాడ్ ఆ ప్రాంతానికి చేరుకొని అట్టి వాటిని పంచనామా, వీడియో గ్రఫీ చేస్తూ స్వాధీనం చేసుకోవడం, వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరుగుతుందని, డబ్బుకు సంబంధించిన వాటి నోట్లను డినామినేషన్ తప్పని సరిగా నమోదు చేయాలని, రవాణా చేస్తున్న వారి

మిగతా 2లో..

సమన్వయం.. సమరతత్వంతో బిఆర్ఎస్‌ను విజయపథంతో నడిపిస్తున్న మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు

- ఇప్పటికే 64 అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టివచ్చిన కృష్ణార్జునులు
- పార్టీలోని లోటుపాటులను సరిదిద్దుతున్న సమవుజ్జీవులు
- ప్రతిపక్షాలను మాటల తూటాలతో ముచ్చెమటలు పట్టించే సమర్థులు

2లో..

తెలంగాణ ఎన్నికలపై ఈసీ ప్రత్యేకదృష్టి

- అధికారుల తీరుపై ఫిర్యాదుల వెల్లువ
- పలువురు అధికారుల బదిలీతో కొత్తవారి నియామకం
- హైదరాబాద్ సీపీగా సందీప్ శాండిల్య
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్,అక్టోబర్13 : తెలంగాణ ఎన్నికల పై కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది. ఎన్నికల కోడ్ అమలవుతున్న అక్టోబర్9వ తేదీ నుంచి భారీగా నగదు పట్టుకున్నారు. దాదాపు 20,నుండి 25కోట్లకు పైగా సీజ్ చేశారు. షెడ్యూల్ విడుదల అయిన నాలుగు రోజుల్లోనే కోట్లాది రూపాయలు పట్టుబడటంతో ప్రత్యేక నిఘా పెట్టింది. ఎన్నికల నాటికీ డబ్బు పంపిణీ భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం ఉండటంతో ప్రత్యేక బలగాలను తెలంగాణ రాష్ట్రానికి సీఈసీ పంపిం చింది. మరోవైపుఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసీ ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ సీపీగా సందీప్ శాండి ల్యను నియమించారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్త ర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పోలీసు అకాడమీ డైరెక్ట ర్‌గా సందీప్ శాండిల్య విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్?గా ఎవరు వస్తారన్న అంశానికి తెరపడింది. తెలంగాణ పోలీసు అకాడమీ సంచాలకులుగా

మిగతా 2లో..

భారీగా నగదు పట్టివేత

కర్ణాటక రాజధాని బెంగళూరులో రూ.42 కోట్ల నగదును సీజ్

2లో..

కవితది లిక్కర్ బోర్డు రాజకీయం

- తనది పసుపు బోర్డు తెచ్చిన ఘనత
- బిఆర్ఎస్ అవినీతికి పట్టం కట్టింది
- ముత్యంపేట షుగర్ ఫ్యక్టరీ తెరిపిస్తా: ఎంపి అర్వింద్

2లో..

కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- పార్టీకి రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య
- బిసి కార్డును ఉపయోగిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు
- కెటిఆర్‌తో మంతనాలు.. బిఆర్ఎస్‌లో చేరికకు సిద్ధం

హైదరాబాద్,అక్టోబర్13 : పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు. జనగామ అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న ఆయన, రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపించారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో పొన్నాల బీఆర్ఎస్‌లో చేరనున్నారు. పొన్నాల లక్ష్మయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖలకు మంత్రిగా పనిచేశారు. వైఎస్ కేబినెట్‌లో నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. తెలంగాణకు తొలి పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. పొన్నాల లక్ష్మయ్య వరంగల్ జిల్లాలోని జనగాం నియోజకవర్గం నుంచి

మిగతా 2లో..

ఇద్దరు మావోయిస్టు కొరియర్ల అరెస్టు

ములుగు,అక్టోబర్13 : పేలుడు పదార్థాలతో పాటు విప్లవ సాహిత్యం పుస్తకాలు, ఇద్దరు మావోయిస్టు కొరియర్లను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ బండారు కుమార్, ఎస్ వెంకటేశ్వరరావు వివరాలను వెల్లడించారు. ములుగు జిల్లా వాజేడు మండలంలో పోలీసులు గురువారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా.. ఏటూరునాగారం నుంచి వెంకటాపురం వైపు వస్తున్న రెండు బైక్‌లను ఆపే ప్రయత్నం చేయగా వారు తప్పించుకుని పారిపోతుండగా పోలీసులు వెంబడించి నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. పట్టుబడ్డ వారిలో ఇద్దరు మాజీ మావోయిస్ట్ సభ్యులు కడారి యాదగిరి, కలకోట ప్రభాకర్ 25సంవత్సరాల క్రితం మావోయిస్ట్ పార్టీలో చేరి అరెస్ట్ అయ్యారు. కాగా, వారితో పాటు మావోయిస్ట్ పార్టీలో చేరేందుకు వెళ్తున్న శివరాతి పవన్ కల్యాణ్, ఎల్మకంటి మహేష్‌ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు శు క్రవారం సీఐ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమాయకులు మావోయిస్టుల మాటలు నమ్మి వారి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

ప్రజానాడి



ప్రైవేట్ టీచర్లకు జీవిత బీమా హెల్త్ కార్డు ఇవ్వాలి

- బీసీ, దళిత, మైనారిటీ బంధులో ప్రాధాన్యం కల్పించాలి
- ట్రస్మా' డిమాండ్
- హుస్నాబాద్‌లో గురుపూజోత్సవం
- హాజరైన ఎమ్మెల్యే సతీష్ కుమార్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు

హుస్నాబాద్ అక్టోబర్ 13 (ప్రజామంటలు– ప్రతినిధి కాశిరెడ్డి ఆదిరెడ్డి) : హుస్నాబాద్ ట్రస్మా నియో జకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మిగతా 2లో..

ఎన్నికల వార్తలపై, ప్రకటనలపై అధికారుల నిఘా

- జిల్లా కలెక్టర్ యస్మిన్ భాషా

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజా మంటలు) : వార్తా పత్రికలు, న్యూస్ చానళ్ళు, సోషల్ మీడి యా లలో వచ్చే అన్నీ రకారల్ వార్తలను, ప్రకట నలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పరిశీలన చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులకు సూచించారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమి టీ కేంద్రాన్ని పరిశీలించి, సభ్యులకు అందిస్తున్న శిక్షణ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కమిటీ సభ్యులు వార్తా పత్రికలు, న్యూస్ చానళ్ళు, సోషల్ మీడియా లలో వచ్చే వార్తలను పరిశీలించాలని, నిబం ధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అభ్యర్థుల ప్రచార వార్తలను పరిశీలించి, కమిటీలో చర్చించి చర్యలు

మిగతా 2లో..

కవితది లిక్కర్ బోర్డు రాజకీయం

ముత్యంపేట షుగర్ ఫ్యక్టరీ తెరిపిస్తా: ఎంపి అర్వింద్

జగిత్యాల,అక్టోబర్13 : బీఆర్ఎస్ నేతల లాగా తాను కబ్జాలు చేయనని, లంచాలు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వనని, నాలుగు పైసల అవినీతి కూడా తనమీద లేదని, ఉండదని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. కవిత లిక్కర్ బోర్డులో ఘనురాలని, తాను పసుపు బోర్డు తీసుకుని వచ్చి రైతులకు ప్రయోజనం చేకూర్చానని అన్నారు. శుక్రవారం ఆయన మెట్పల్లిలో మాట్లాడుతూ దలారి వ్యవస్థను పెంచింది కాంగ్రెస్ అని, రాజకీయంగా కవిత తనను అందుకోలేరని అన్నారు. కవిత లిక్కర్ బోర్డు తెస్తే.. తాను పసుపు బోర్డు తీసుకువచ్చానని అన్నారు. పసుపు రైతుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నేత ఆచారి తదితరులు పాల్గొన్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తాళలు తెరిపిస్తానని ఎంపిస్పష్టం చేశారు. ఇందూర్ పార్లమెంట్లో హుందాతనం రావాలని ధర్మపురి అరవింద్ అన్నారు.హయాంలో పసుపు బోర్డు రావడం శుభ పరిణామం అని అన్నారు. పసుపు బోర్డు ప్రకటనతో రైతులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. రైతుల శ్రేయస్సు, సామర్థ్యాలు మనకు ముఖ్యం అని మోదీ అన్నారు. పసుపు రైతుల ఉజ్వల భవిష్యత్ కోసం ఏమైనా చేస్తాం.. ఎంతవరకైనా వెళ్తాం అని ప్రకటించారు. పసుపు బోర్డు వల్ల ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెరుగుతుంది.' అని తెలిపారు. కవిత.. కేసీఆర్ పేరు నిలబెట్టి లిక్కర్ బోర్డు తెచ్చారు. మోదీపై.. కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితం. మోదీని ప్రపంచం కీర్తిస్తుంది. కేటీఆర్, కవిత ఉద్యమంలో లేరు. పసుపు బోర్డు ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం. చాలా చోట్ల పసుపు రైతు సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఆశీర్వాద తీర్మానాలు చేస్తున్నారు. నిజామాబాద్లో జరిగే ప్రధాని సభకు పసుపు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నామని అర్వింద్ చెప్పుకొచ్చారు. రాబోయే ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్కు బుద్ధి చెప్పి బీజేపీకి పట్టం కట్టడం ఖాయం అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని గత లోక్సభ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని ప్రధాని మోదీ నెరవేర్చారని అన్నారు. పసుపు రైతుల కోసం ప్రధాని మోదీ పసుపు బోర్డును ప్రకటిస్తే బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. కేంద్రం రూ.లక్షల కోట్లను రాష్ట్రానికి ఇస్తే బీజేపీ ప్రభుత్వం అభివృద్ధికి సహకరించడం లేదని సీఎం కేసీఆర్ అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. అవినీతి ఎక్కడ బయటపడుతుందనే భయంతో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల డీపీఆర్లను రాష్ట్రం కేంద్రానికి పంపడం లేదని ఆరోపించారు. ఎన్నికల కోసమే పాలమూరు పథకం విషయంలో కేసీఆర్ హడావిడి చేస్తున్నారనిఆరోపించారు. ప్రాజెక్టు పనులు పూర్తికాకముందే ట్రయల్రన్ చేపట్టి రైతులను మభ్యపెడుతున్నారని తెలిపారు. ఏ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయని కేసీఆర్.. ఎన్నికలు వచ్చినప్పుడు వరాలు ప్రకటించి మాయ చేస్తుంటారని ధ్వజమెత్తారు.

లిక్కర్ స్కామ్లో ఉన్న మీరా ప్రశ్నించేది

కెటిఆర్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ

కామారెడ్డి,అక్టోబర్13 : మంత్రి కేటీఆర్ నిజాలు తెలుసుకుని మాట్లాడాలని మాజీ మంత్రి షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. జిల్లా కాగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పొత్తులో భాగంగా మీకు అభ్యర్థి లేకపోతే నాకు టికెట్ ఇచ్చారు. కేటీఆర్.. నీకు తెలియకపోతే కేసీఆర్ ను అడుగు. కేటీఆర్ అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదం. 100 కోట్ల ఢిల్లీ లిక్కర్ స్కాములో మీ చెల్లి కవిత ఉన్నారు. కేసీఆర్, కేటీఆర్లపై ఈడీ, సీబీఐ కేసులు ఉన్నాయి. అవినీతికి కేరాఫ్ అడ్రస్ కల్వకుంట్ల కుటుంబం. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ కుటుంబం అడుక్కుతినేది.మీ కుటుంబమే హెలికాప్టర్లలో తిరుగుతుంది. ఆ డబ్బు పార్టీదా.. ప్రభుత్వానిదా.. హెలికాప్టర్ ఖర్చులపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తా' అని మాజీ మంత్రి షబ్బీర్ అలీ హెచ్చరించారు.

ప్రైవేట్ టీచర్లకు జీవిత బీమా హెల్త్ కార్డు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేతుల మీదుగా ప్రైవేట్ పాఠశాలల టీచర్లను మెమెంటోతో సన్మానించి 'బెస్ట్ టీచర్' అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు టీచర్ల సమస్యల పరిష్కారం పట్ల తానెప్పుడూ ముందుంటానని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తరపున దళిత, బిసి, మైనారిటీ బంధులో మొదటి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఎలాంటి ఆదరణ లేదని అన్నారు. చాలీచాలని జీతాలతో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ప్రైవేట్ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డు, జీవిత బీమా అమలు చేసి ఆదుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద 'ఎడ్యుకేషన్ సెస్ ఫండ్' కోట్ల రూపాయలు మూలుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఈరోజు 45% విద్యార్థులకు 20 వేల కోట్లు ఖర్చు పెడితే, ప్రైవేట్ పాఠశాలలు 55% విద్యార్థులకు చదువు నేర్పి 25 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వానికి ఆదాయం మిగులు చేస్తుందని అన్నారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు కాయిత నారాయణరెడ్డి మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గములో ట్రస్మా భవన్ కొరకై ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరగా, ఎన్నికల తర్వాత తప్పకుండా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ లోని ఏడు మండలాలతో పాటు, బెజ్జంకి కేశపట్నం, మానకొండూర్, కరీంనగర్ మండలాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ టౌన్ అధ్యక్షులు నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, ట్రెజరర్, కాయిత నారాయణ రెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి, కొంపెల్లి సమ్మిరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాజేందర్, శైలేందర్, కాయిత శ్రీధర్ రెడ్డి, కామని రవీందర్, విజయ్ కుమార్ రెడ్డి, చెప్యాల గోపాల్ రెడ్డి, బేర యాదగిరి, నడిపెల్లి సుధీర్ కుమార్, కుమార్, ఆనంద్, కొండబత్తిని రాజేశం, అచ్చ అశోక్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో అపారమైన నైపుణ్యాలు దాగి ఉంటాయి

కాకుండా జ్ఞానం కోసం చదవాలని.. మాతృభాషలో నేర్చుకుంటే విషయాన్ని త్వరగా అర్థం చేసుకోగలరని ఆమె సూచించారు. చీఫ్ రెక్టార్ హోదాలో హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ 23వ స్నాతకోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆమె నూతన విద్యా విధానం గురించి విశ్లేషించారు. ఆ విధానాన్ని అనుసరించి చదివితే జీవితంలో ఎలా ఎదుగుతామో తెలిపారు. ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్గా తన అనుభవం గురించి విద్యార్థులతో పంచుకున్నారు.ఒకప్పుడు భారత్?ను చాలా బీద దేశంగా చూసేవారని గవర్నర్ తెలిపారు. ఇప్పుడు భారత దేశాన్ని స్ట్రాంగ్?గా చూస్తున్నారన్నారు. అలా చూసినప్పుడు చాలా గర్వంగా ఉంటుందని తెలిపారు. దేశంలోని యువత జీవితాలు మెరుగు పడటానికి ప్రధాని నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 శాతం మంది కనీస విద్య లేకుండా బతుకుతున్నారని, నేటి యువత తమ తెలివి తేటలను ఉపయోగించి రూరల్ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూజీసీ ఛైర్మన్ జగదీశ్ కుమార్ అన్నారు. చంద్రయాన్ -3 విజయంతో పాటు క్రీడల్లో పలు అవార్డులు రావడాన్ని నేటి తరం విద్యార్థులు చూడటం అదృష్టం అన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని క్యాంపస్ నుంచి వెళ్లిన వారంతా అందులో భాగస్వాములు కావాలని యూజీసీ ఛైర్మన్ కోరారు. మహిళలపై వివక్ష తొలగించేందుకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం పాటుపడాలని.. దేశంలోనే గొప్ప యూనివర్సిటీ నుంచి పట్టాలు పొంది బయటకెళుతున్నారని... దేశం గర్వపడేలా విద్యార్థులు అభివృద్ధి చెందాలని యూనివర్సిటీ ఛాన్సలర్ నరసింహ రెడ్డి కోరారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు గవర్నర్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛాన్స్లర్నరసింహరెడ్డి, వైస్ ఛాన్సలర్ డీఎల్ రావ్తో పాటు యూనివర్సిటీకి చెందిన అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌ను విజయపథంతో నడిపిస్తున్న మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు

హైదరాబాద్,అక్టోబర్13 : సమన్వయం.. సమరతత్వం రెండూ కలగలిసిన నేతలు వారు. గులాబీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడం.. జనంతో మమేకం కావడం ఆ ఇద్దరికి ఉద్యమం నుంచి అబ్బిన విద్య. రాష్ట్రంలో మరేపార్టీకి లేని ఆయుధాలు వాళ్లు. యూత్ ఐకాన్, ?స్టైలిష్ పొలిటీషియన్ అని ఒకరిని, ఆరు అడుగుల బుల్లెట్, ట్రబుల్ షూటర్ అని మరొకరిని పార్టీ శ్రేణులు ఇష్టంగా పిలుచుకొంటారు. రాష్ట్ర ప్రజలు వీరిని కృష్ణార్జునులుగా సంభోదిస్తారు. వారే ఒకరు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, మరొకరు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు. అది ఉద్యమమైనా.. ఎన్నికలైనా ఇద్దరూ బరిలో దిగితే విపక్షాలకు ముచ్చెమటలేనని అనేక సందర్భాలు నిరూపించాయి. ఈసారికూడా కదనరంగంలోకి దూకి రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలను చుట్టివచ్చారు. అధినేత ఆలోచనలను కలిసి కట్టుగా జనాల్లోకి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేనాటికే రాష్ట్రమంతా ప్రచార సభలను నిర్వహించాలనే లక్ష్యానికి ఇప్పటికే చేరువలో ఉన్నారు. ఆగస్టు 21న బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి నప్పటినుంచి మంత్రులిద్దరూ రాష్ట్రంలోని 64 అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టివచ్చారు. మంత్రుల సుడిగాలి పర్యటనలతో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసినా హ్యాట్రిక్ కొట్టాలన్న వజ్రసంకల్పం బీఆర్ఎస్ శ్రేణుల్లో తొణకిసలాడు తున్నది. బీఆర్ఎస్ శ్రేణుల సమరోత్సాహ ప్రదర్శనను చూసి కాంగ్రెస్, బీజేపీలు బెంబేలెత్తిపోతున్నాయి.బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఆలోచనను అక్షరాలా కార్యాచరణలో పెడుతూ ప్రజలను సమీకరిస్తూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కృష్ణార్జునుల్లా సమరశంఖం పూరించారు. ఎన్నికల షెడ్యూల్ కన్నా ముందే 50 నియోజకవర్గాలను చుట్టివచ్చారు. షెడ్యూల్ విడుదల తరువాత 14 నియోజకవర్గాలు ఇలా మొత్తం ఇప్పటి వరకు 64 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేశారు. చెన్నూరు వంటి నియోజకవర్గంలో వేర్వేరు సందర్భాల్లో ఇద్దరు మంత్రులు పర్యటించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠా త్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రారంభో త్సవాలు, భూమిపూజల్లో పాల్గొన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలకు భూమిపూజలతో మంత్రి హరీశ్‌రావు, హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల్లో ఐటీ పార్కుల ప్రారంభోత్సవాలు, భూమిపూజలతో మంత్రి కేటీఆర్ ఎడతెరపిలేని కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు, పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ పకడ్బందీ కార్యాచరణను అమలు చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ ఈ నెల 2వ తేదీన చెన్నూరు, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేస్తే మంత్రి హరీశ్‌రావు ఈ నెల 6వ తేదీన మహేశ్వరం, జుక్కల్, నిజామాబాద్ రూరల్, కోరుట్ల, మానకొండూరు ఈ ఐదు నియోజకవర్గాలను చుట్టివచ్చారు. ఆత్మీయ సమ్మేళనాలు, 21 రోజుల దశాబ్ది ఉత్సవాలు, పోడుభూములకు అటవీ భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ, మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాలు బీఆర్ఎస్ పార్టీలో నయాజోష్‌ను నింపాయి. దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్, మంత్రులపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు చేస్తున్న విషప్రచారాన్ని నియోజకవర్గాల్లో అన్ని

స్థాయిల పార్టీ శ్రేణులు ఎక్కడిక్కడ తిప్పికొడుతున్నాయి. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో జరిగిన ప్రగతి, 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి పట్టిన దుర్గతిని కండ్లకు కడుతూ ముందుకు దూసుకుపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లకాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ.. సంక్షేమ ఫలాలు అనుభవించిన కుటుంబాలను నేరుగా కలుస్తూ బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి అధికారాన్ని చేపట్టాల్సిన అనివార్యతలను ప్రజలకు వివరిస్తున్నారు. అధికారమే పరమావధిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై చేస్తున్న ప్రచారంలో నిజానిజాలు తమకు తెలుసని, 'సద్దితిన్న రేవును మరువం' అని ప్రజలు బీఆర్ఎస్కు బాసటగా నిలుస్తున్నారు.

చంద్రబాబు క్వాష్ పిటిషన్ విచారణ

న్యూఢిల్లీ/విజయవాడ,అక్టోబర్13 : అంగళ్లు కేసులో చంద్రబాబుకు ఊరట లభించింది. ఆయన ప్రమేయంతోనే ఘర్షణలు జరిగాయన్న కేసులో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా ముదివేడు పోలీసులు పెట్టిన కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించింది. అన్నమయ్య జిల్లా అంగళ్లు వద్ద జరిగిన ఘర్షణల్లో చంద్రబాబు ప్రమేయం ఉందని పోలీసులు కేసు పెట్టారు. దీనిపై చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించారు. హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై గురువారం వాదనలు ముగిశాయి. రిజర్వ్ చేసిన తీర్పును ఈ ఇవాళ వెల్లడించింది న్యాయస్థానం. బెయిల్ షరతుల్లో భాగంగా రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో తనను అరెస్టు చేసిన సందర్భంగా సీఐడీ అధికారులు ఎవరెవరితో మాట్లాడారు... ఎవరి నుంచి ఎలాంటి ఆదేశాలు వచ్చాయనే విషయంపై క్లారిటీ కోసం వారి కాల్ డేటాను భద్ర పరచాలని చంద్రబాబు ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసు విచారణను న్యాయమూర్తి 18కి వాయిదా వేశారు. మరోవైపు చంద్రబాబు నాయుడు క్వాష్ పిటిషన్పై సుప్రీంకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. శుక్రవారం స్కిల్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్పై సుప్రీంలో విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. జస్టిస్ అనిరుద్ధ బోస్ , జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం ముందు విచారణకు రాగా.. తదుపరి విచారణను వచ్చే మంగళవారం 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. ఎఫ్ఐఆర్ రద్దు చేయాలన్న అంశంపై ఎంసీ గుప్తా కేసును రోహత్గీ ప్రస్తావించారు. 'చట్టం అమలులో ఉన్నప్పుడు జరిగిన నేరాలకు పాత చట్టంలోని సెక్షన్స్ వర్తిస్తాయి. చట్టాన్ని రద్దు చేసినా.. వెనక్కి తీసుకున్నప్పటికీ నేరం జరిగినప్పటి చట్టమే వర్తిస్తుంది. కొత్త చట్టం అమలులోకి రాక ముందే నేరం జరిగింది కాబట్టి సవరణ చట్టం ఈ కేసుకు వర్తించదు' అని రోహత్గి తెలిపారు. చంద్రబాబు తరపున సిద్ధార్థ లూథ్రా వాదిస్తూ.. 'కేసులపై కేసులు పెట్టి మమ్మల్ని సర్కస్ ఆడిస్తున్నారు. స్కిల్ కేసు విచారణకు ÷బైర్‌నెట్ కేసుతో సంబంధం ఉంది. మరో కేసులో చంద్రబాబును 16న ప్రవేశపెట్టేందుకు వారంట్ తీసుకున్నారు. కేసులపై కేసులు పెట్టి మమ్మల్ని సర్కస్ ఆడిస్తున్నారు' అని అన్నారు. ఇక్కడ కూడా 17 ఏను ఛాలెంజ్ చేస్తున్నారా అని లూథ్రాను జస్టిస్ త్రివేది ప్రశ్నించగా. అవును.. 17ఏ ప్రతిచోటా వర్తిస్తుందని లూథ్రా తెలిపారు. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్పై విచారణ తరువాత చేస్తామన్న ధర్మాసనం పేర్కొంది. 17 ఏ పూర్తి స్థాయి రక్షనేమీ కాదని... అది కేవలం చిన్న పాటి రక్షణెళి అని.. కేసుపెట్టే అధికారమే పోలీసులకు లేనప్పుడు కేసు ఎల్గా÷ల్ చేస్తారని జస్టిస్ బోస్ ప్రశ్నించారు. అధికార విధులు నిర్వర్తించడమంటే అవినీతికి పాల్పడటం కాదు కదా అని ముకుల్ రోహత్గి తెలిపారు. అవినీతికి పాల్పడినప్పుడు చట్ట నిబంధనలు వర్తించవు కదా అని అన్నారు. అధికార విధుల నిర్వహణ ముసుగులో అవినీతికి పాల్పడే పరిస్థితి ఉండకూడదు కదా? అని ప్రభుత్వ తరపు న్యాయవాది ప్రశ్నించారు. చట్ట సవరణ తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని.. కేసు పాతదే అంటారు.. అంతేనా? అని జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. చట్టసవరణ ముందు కేసు కాబట్టే 17ఏ వర్తించదని తన వాదన అని ముకుల్ రోహత్గి చెప్పుకొచ్చారు. 17ఏ అనేది పుట్టక ముందే నేరం జరిగింది కాబట్టి ఈ కేసుకు చట్టసవరణ వర్తించదని అన్నారు. 2018 జులైలో చట్టసవరణ జరిగిందని.. 2014, 2015 కేసులకు బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద పరిగణించలేము కదా అని అన్నారు. నిధుల విడుదలకు సంబంధించిన నిర్ణయానికి తనకు సంభందం లేదన్న చంద్రబాబు 17ఏ వర్తింపజేయాలని కోరడం పరస్పర విరుద్ధమని ముకుల్ చెప్పుకొచ్చారు.తనకు సంబంధం లేదని చంద్రబాబు చెబుతున్నా తనే నిర్ణయం తీసుకున్నారని సీఐడీ ఆరోపిస్తుంది కదా.. అందుకే 17ఏ రక్షణను ఆయన కోరుతున్నారని జస్టిస్ బోస్ తెలిపారు. చంద్రబాబు నిర్ణయం తనే తీసుకున్నానని అంగీకరిస్తేనే 17ఏ వర్తిస్తుందని ముకుల్ వాదించారు. తనకు సంబంధం లేదని అంటూనే అధికార విధుల్లో భాగంగానే ఇదంతా చేసానని చంద్రబాబు ఎలా చెబుతారు అంటూ ముకుల్ రోహత్గి తన వాదనలు వినిపించారు.

ఉపాధ్యాయ నియామక పరీక్షలు వాయిదా

టీఆర్టీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు విద్యాశాఖ వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్13 : తెలంగాణలో టీచర్ పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 5,089 టీచర్ పోస్టులకు సంబంధించి డీఎస్సీ/ టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్ నోటిఫికేషన్ రిలీజ్ అయింది. షెడ్యూల్ ప్రకారం నవంబర్? 20 నుంచి 30 వరకు పరీక్షలు జరగాల్సి ఉంది. అయితే తాజాగా ఈ పరీక్షలు వాయిదా పడ్డాయి. రాష్ట్రంలో నవంబర్ 30న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో టీఆర్టీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన వెల్లడించారు. ఇటీవల గ్రూప్- 2 పరీక్షలను సైతం టీఎస్పీఎస్సీ వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే టీఆర్టీని ఆన్లైన్ విధానంలో నిర్వహించాలను కున్నారు. కాగా.. సెప్టెంబరు 20 నుంచి మొదలైన దరఖాస్తుల ప్రక్రియ అక్టోబరు 21వ తేదీ వరకు కొనసాగనుంది. 2 నుంచి 2.5 లక్షల మంది పోటీపడతారని అంచనా వేస్తు న్నారు. పరీక్షలను నవంబరులో నిర్వహిం చకుంటే.. మళ్లీ ఫిబ్రవరి వరకూ స్లాట్లు దొరకవని నిర్వహణ సంస్థ టీసీఎస్ అయాన్ అప్పట్లోనే స్పష్టం చేసినట్లు తెలిసింది. ఫిబ్రవరిలో నిర్వహిస్తే.. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచే సమయానికి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తికాదని విద్యాశాఖ భావించింది. దీంతో గతంలో మాదిరిగా దరఖాస్తు ప్రక్రియ మొదలైన నాటి నుంచి 4 నెలల గడువు ఇవ్వకుండా వచ్చే నవంబరులోనే పరీక్షలు నిర్వహించేందుకు సమాయత్తమైంది. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికల కారణంగా వాయిదా పడటంతో మళ్లీ ఫిబ్రవరిలోనే పరీక్షలు నిర్వహిస్తారని విశ్వసనీయ సమాచారం.

తెలంగాణ ఎన్నికలపై ఇసి ప్రత్యేక దృష్టి

వ్యవహరిస్తూ, ఇతర పార్టీలపై వేధిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు సమీపిస్తున్న ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాయి. జనగామ కలెక్టర్ శివలింగయ్యపై ప్రతిపక్ష నేతలు సీఈఓకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి సానుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్, సీపీఎం, వైఎస్సార్టీపీతో పాటు ఇతర నాయకులు ఫిర్యాదు చేశారు. మరో ఇద్దరు కలెక్టర్లపైనా ఆన్లైన్లో కంప్లైంట్స్ అందాయి. అధికార బీఆర్ఎస్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్‌ను బదిలీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈసీకి ఫిర్యాదు చేశారు. సురేష్ కుమార్ నిబంధనలు ఉల్లంఘించి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను సన్మానించి ఫొటోలు దిగిన తీరును ఫిర్యాదుకు జత చేశారు. జిల్లాలో రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. డిజీపీ అంజనీ కుమార్‌పై కూడా నేరుగా ఈసీకి ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. తెలంగాణలోని రాజకీయ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి ఉన్నతాధికారులపై ఊహించని స్థాయిలో ఫిర్యాదులు చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్నికల సంఘం 20 మంది అధికారులపై వేటు వేసింది. మిగిలిన జిల్లాలు, నియోజకవర్గాల నుంచి ఆ అధికారి మాకొద్దంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని.. ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని లేఖలు ఇస్తున్నారు. సీఈఓను కలిసి ఫిర్యాదు చేయడమే కాకుండా ఈసీకి కూడా డైరెక్ట్ మెయిల్స్? పంపుతున్నారు. ఇప్పటి వరకు కలెక్టర్లు, ఎస్పీలు, కిందిస్థాయి ఆఫీసర్లపై భారీగా ఫిర్యాదులు చేశారు. ఈసీ సడెన్గా ఇరవై మంది అధికారులను బదిలీ చేయడంతో రాష్ట్ర అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కాంగ్రెస్, బీజేపీ మిగతా అన్ని పొలిటికల్ పార్టీలు రాష్ట్ర అధికార యంత్రాంగంపై ఫిర్యాదులు చేశాయి. గులాబీ పార్టీకి అనుకూలంగా కొందరు అధికారులు పనిచేస్తున్నారని, డబ్బు, మద్యం పంపిణీని గత ఉప ఎన్నికల్లో నివారించలేకపోయారని ఫిర్యా దు చేశాయి. పార్టీల నేతలు, ఇతరులు ఈ-మెయిల్స్ ద్వారా అధికారులపై ఈసీకి ఫిర్యాదులు పంపారు. తెలంగాణలో కొందరు అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. కొందరు అధికారులు కాంగ్రెస్ అభిమానులను, కార్యకర్తలను వేధిస్తున్నారని అటువంటి వారికి మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు.

పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ డీజీపీని తొలగించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కాంగ్రెస్ పార్టీ అభిమానులను బెదిరిస్తున్నారని , నిఘా పెడుతున్నారని ఆరోపించారు. అరవింద్ కుమార్, జయేష్ రంజన్ లాంటి అధికారులు వ్యాపారులను బీఆర్ఎస్ కు చందాలు ఇమ్మంటూ బెదిరిస్తున్నారని అన్నారు.

ఎన్నికల వార్తలపై, ప్రకటనలపై అధికారుల నిఘా

(మొదటిపేజీ తరువాయి)

భారీగా నగదు పట్టివేత

కర్ణాటక రాజధాని బెంగళూరులో రూ.42 కోట్ల నగదును సీజ్

హైదరాబాద్,అక్టోబర్13 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కర్ణాటక నుంచి భారీగా నగదును తరలించే యత్నాన్ని ఐటీ అధికారులు అడ్డుకున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో రూ.42 కోట్ల నగదును సీజ్ చేశారు. ఓ లారీలో 22 బాక్సుల్లో రూ.42 కోట్లను తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. అంతేగాక ఇంతకుముందే మరో రూ.8 కోట్లను కర్ణాటక నుంచి తెలంగాణకు తరలించినట్లు అధికారులు గుర్తించారు. భారీగా నగదును సీజ్ చేసిన అనంతరం ఐటీ అధికారులు ఈ కేసును ఈడీకి బదిలీ చేశారు. కాగా బెంగళూరు నుంచి బైరే సంద్రకు లారీలో నగదును తరలించి, అక్కడి నుంచి ఏడు కార్లలో తెలంగాణకు తరలించాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలిపారు. అంతేగాక బెంగళూరులో మరో 5 చోట్ల ఐటీ అధికారులు తనిఖీలు చేశారు. కాంట్రాక్టర్ అంబికాపతి ఇల్లు, గెస్ట్‌హౌస్, ఆఫీస్‌లలో తనిఖీలు నిర్వహించారు. తెలంగాణలోని ఓ పార్టీ ఎన్నికల ఖర్చుల కోసం ఈ నగదును తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

మాజీ సిఎం చంద్రబాబు అరెస్టు హేయం

ఖమ్మం,అక్టోబర్13 : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ చేయడం హేయనీయమని ఆ పార్టీ జిల్లా నాయకులు కేతినేని హరీష్ అన్నారు. గురువారం రాజమండ్రిలో చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని కేతినేని హరీష ఆధ్వర్యంలో టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు కలిశారు. జిల్లాలో చంద్రబాబు నాయుడు అరెస్ట్ తర్వాత నిరసన కార్యక్రమాలను భువనేశ్వరికి వివరించారు. చంద్రబాబు నాయుడుకు జిల్లా అండగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మహిళా నాయకులకు, కార్యకర్తలకు కేతినేని హరీష్‌ను అభినందించారు. ఆమెను కలిసిన వారిలో మందపల్లి రజని, చుండూరి రాజరాజేశ్వరి, కామా అనిత, పాల్వంచ రామారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, రామారావు, కన్నేటి పృథ్వి తదితరులు ఉన్నారు.

బోరబండలో విషాదం

ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య

హైదరాబాద్, అక్టోబర్13 : ఆ తల్లికి ఏ కష్టమొచ్చిందో తెలియదు కానీ నవ మాసాలు కనిపెంచిన బిడ్డలను తనే కడతేర్చింది. ఈ విషాదకర సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధి రాజీవ్ నగర్‌లో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు..జ్యోతి(31) అనే మహిళ బంజారాహిల్స్‌లోని ఓ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నది. ఆమె భర్త విజయ్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ పని చేస్తున్నాడు. ఏం జరిగిందో తెలియదు కానీ, జ్యోతి తన ఇద్దరు పిల్లలు అర్జున్(4),ఆదిత్య (2)లకు విషమిచ్చి తాను ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ఎన్నికలపై ఈసీ ప్రత్యేకదృష్టి

(మొదటిపేజీ తరువాయి)

పని చేస్తున్న సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్, కొత్తకోట శ్రీనివాస రెడ్డి పేరు కూడా తెరపైకి వచ్చినా.. ఎన్నికల సంఘం సందీప్ శాండిల్యవైపు మొగ్గు చూపింది. అందుకనుగుణంగా ఈసీ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు ఇచ్చారు. తాజాగా తెలంగాణలో ఎన్నికల నిర్వహణ వేళ వేటు పడిన అధికారుల స్థానంలో ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా.. అధికారుల బదిలీకి సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం పంపిన ప్యానెల్ నుంచి అధికారులను ఎంపిక చేసిన ఈసీ.. అందుకు సంబంధించిన జాబితాను వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదల చేశారు. కొత్తగా నియమితులైన అధికారులు శుక్రవారం సాయంత్రంలోగా బాధ్యతలు తీసుకోవాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శిగా సునీల్ శర్మ, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్, ఎక్సైజ్ కమిషనర్‌గా జ్యోతి బుద్ధ ప్రకాశ్, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్‌గా క్రిస్టినా పేర్లను ప్రకటించారు. యాదాద్రి కలెక్టర్‌గా హనుమంత్, నిర్మల్ కలెక్టర్‌గా ఆసీసీ సగ్వాన్‌ను.. రంగారెడ్డి కలెర్టర్‌గా భారతీ హొలీకేరీ, మేడ్చల్ కలెక్టర్‌గా గౌతంను నియమించారు, భూపాలపల్లి ఎస్పీగా కిరణ్ ఖారే, కామారెడ్డి ఎస్పీగా సింధూశర్మ, నాగర్ కర్నూల్ ఎస్పీగా వైభవ్ రఘునాథ్,.. సూర్యాపేట ఎస్పీగా రాహూల్ హెగ్డే, మహబూబాబాద్ ఎస్పీగా పాటిల్ సంగ్రం సింగ్, జగిత్యాల ఎస్పీగా సన్‌ప్రీత్ సింగ్, నారాయణపేట ఎస్పీగా యోగేశ్ గౌతం,.. వరంగల్ కమిషనర్?గా అంబర్ కిషోర్ ఝా, నిజామాబాద్ కమిషనర్?గా కల్మేశ్వర్, సంగారెడ్డి ఎస్పీగా రూపేశ్?, మహబూబ్?నగర్ ఎస్పీగా హర్షవర్ధన్, జోగులాంబ గద్వాల ఎస్పీగా రితీరాజ్‌ను నియమించారు. బదిలీ అయిన వాళ్లు ఈ రోజు సాయంత్రం లోపు బాధ్యతలు తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు. ఐపీఎస్?ల బదిలీతో ప్రస్తుతం హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో కొన్ని ఖాళీ అయ్యాయి. ఆయా స్థానాలను సమీపంలో ఉన్న డీసీపీలకు కేటాయించారు. త్వరలో బదిలీ అయిన స్థానాలకు కొత్త ఐపీఎస్?లను కేటాయించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. నవంబరు 30న పోలింగ్, డిసెంబరు 3న ఫలితాలు వెల్లడికానున్నాయి. కొందరు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఓ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, ఇతర పార్టీలపై వేధిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు సమీపిస్తున్న ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాయి. జనగామ కలెక్టర్ శివలింగయ్యపై ప్రతిపక్ష నేతలు సీఈఓకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి సానుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్, సీపీఎం, వైఎస్సాఆర్‌టీపీతో పాటు ఇతర నాయకులు ఫిర్యాదు చేశారు. మరో ఇద్దరు కలెక్టర్లపైనా ఆన్‌లైన్‌లో కంప్లైంట్స్ అందాయి. అధికార బీఆర్ఎస్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్‌ను బదిలీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈసీకి ఫిర్యాదు చేశారు. సురేష్ కుమార్ నిబంధనలు ఉల్లంఘించి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను సన్మానించి ఫొటోలు దిగిన తీరును ఫిర్యాదుకు జత చేశారు. జిల్లాలో రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.డి÷ఖజీపీ అంజనీ కుమార్‌పై కూడా నేరుగా ఈసీకి ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. తెలంగాణలోని రాజకీయ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి ఉన్నతాధికారులపై ఊహించని స్థాయిలో ఫిర్యాదులు చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్నికల సంఘం 20 మంది అధికారులపై వేటు వేసింది. మిగిలిన జిల్లాలు, నియోజకవర్గాల నుంచి ఆ అధికారి మాకొద్దంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని.. ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని లేఖలు ఇస్తున్నారు. సీఈఓను కలిసి ఫిర్యాదు చేయడమే కాకుండా ఈసీకి కూడా డైరెక్ట్ మెయిల్స్? పంపుతున్నారు. ఇప్పటి వరకు కలెక్టర్లు, ఎస్పీలు, కిందిస్థాయి ఆఫీసర్లపై భారీగా ఫిర్యాదులు చేశారు. ఈసీ సడెన్‌గా ఇరవై మంది అధికారులను బదిలీ చేయడంతో రాష్ట్ర అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కాంగ్రెస్, బీజేపీ మిగతా అన్ని పొలిటికల్ పార్టీలు రాష్ట్ర అధికార యంత్రాంగంపై ఫిర్యాదులు చేశాయి. గులాబీ పార్టీకి అనుకూలంగా కొందరు అధికారులు పనిచేస్తున్నారని, డబ్బు, మద్యం పంపిణీని గత ఉప ఎన్నికల్లో నివారించలేకపోయారని ఫిర్యా దు చేశాయి. పార్టీల నేతలు, ఇతరులు ఈ-మెయిల్స్ ద్వారా అధికారులపై ఈసీకి ఫిర్యాదులు పంపారు. తెలంగాణలో కొందరు అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. కొందరు అధికారులు కాంగ్రెస్ అభిమానులను, కార్యకర్తలను వేధిస్తున్నారని అటువంటి వారికి మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ డీజీపీని తొలగించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కాంగ్రెస్ పార్టీ అభిమానులను బెదిరిస్తున్నారని , నిఘా పెడుతున్నారని ఆరోపించారు. అరవింద్ కుమార్, జయేష్ రంజన్ లాంటి అధికారులు వ్యాపారులను బీఆర్ఎస్ కు చందాలు ఇమ్మంటూ బెదిరిస్తున్నారని అన్నారు.

బిఆర్ఎస్‌లో అభ్యర్థుల్లో యువకులే ఎక్కువ

- జాబితా కూర్పులో అనుభవం,యువతరం మేళవింపు
- యువకులకు ప్రాధ్యాతనిస్తున్న బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్
- ప్రతిసారి ఎన్నికల్లో ఐదుగురికి పైగా కొత్తవారికి ఛాన్స్
- 119 మంది అభ్యర్థుల్లో 68 మంది 55 ఏండ్లలోపువారే

హైదరాబాద్,అక్టోబర్13 : పాలనలో.. రాజకీయాల్లో యువరక్తం రావాలని ఉద్యమకాలం నుంచి బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అనేక సందర్భాల్లో చెప్పారు. ఎన్నికల సమరంలో ప్రత్యర్థి పార్టీలను కేసీఆర్ తన సమ్మోహన కూర్పుతో కకావికలం చేస్తారు. రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తన ప్రత్యర్థుల ముందు ఇదే సవాల్‌ను ఉంచింది. ఎన్నికల బరిలో నిలిచే పార్టీల్లో ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఒకవేళ ఉన్నా ఆ పార్టీలు కురువృద్ధుల ఆధిపత్యంతో కునారిల్లుతున్నాయి. 2014, 2018 ఎన్నికల్లోనే కాకుండా ఈసారి కూడా బీఆర్ఎస్ పార్టీ కొత్తవారికి అవకాశం కల్పించింది. 2018 తరువాత జరిగిన ఉప ఎన్నికల్లోనూ యువ రక్తానికి అవకాశాలిచ్చింది. నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కురువృద్ధుడు జనారెడ్డిపై నోముల భగత్ అనే యువకుడిని బరిలో నిలిపి అతిసునాయాసంగా విజయం సాధించింది. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే, 63 ఏండ్ల కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని బరిలో నిలిపింది. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం నుంచి రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న వివేక్‌పై బాల్క సుమన్‌ను నిలిపి జయకేతనం ఎగురవేసింది. తుంగతుర్తిలో గాదరి కిశోర్ లాంటి ఎంతోమంది యువకులకు బీఆర్ఎస్ పార్టీ చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం కల్పించింది. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, డీఎస్ రెడ్యానాయక్ వంటి అనుభవ శీలురను ఎన్నికల బరిలో దింపుతూ ప్రజామోదాన్ని సొంతం చేసుకొన్నది. వచ్చేనెల జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 115 మంది అభ్యర్థులను అధికారికంగా ప్రకటించింది. మరో 4 నాలుగుస్థానాల్లో పోటీచేసే అభ్యర్థులకు మౌఖిక సంకేతాలిచ్చింది. బీఆర్ఎస్‌లో బరిలో నిలుపుతున్న 119 మంది అభ్యర్థుల్లో 68 మంది 55 ఏండ్లలోపువారే ఉన్నారు. ఇందులో ములుగులో బడే నాగజ్యోతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాస్య నందిత, కోరుట్ల నుంచి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఖానాపూర్ నుంచి భూక్యా జాన్సన్ రాథోడ్, కార్వాన్ నుంచి ఐ కృష్ణయ్య, మలక్‌పేట నుంచి తీగల అజిత్‌రెడ్డి వంటి ఏడుగురు కొత్తవారికి సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారు. బీఆర్ఎస్‌తోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన కేటీఆర్, హరీశ్‌రావు, దాస్యం వినయభాస్కర్, బాల్క సుమన్, అరూరి రమేశ్, నన్నపునేని నరేందర్, గాదరి కిశోర్, నోముల భగత్, శానంపూడి సైదిరెడ్డి.. ఇలా ఎంతోమంది యువకులను ప్రోత్సహిస్తూ రాజకీయాల్లో భవిష్యత్తు తరానికి యువ నాయకత్వాన్ని అందించే పనిని ముఖ్య మంత్రి కే చంద్రశేఖర్‌రావు పకడ్బందీగా అమలు చేస్తున్నారు. యువతను, అనుభవజ్ఞులను వారధిగా చేసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో రెండుసార్లు ప్రజారంజక పాలన అందించి తెలంగాణను దేశానికి దిక్సూచిగా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఇప్పుడు అభ్యర్థుల ఎంపికలో అదే ఒరవడిని కొనసాగించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న రెడ్యానాయక్, ఎర్రబెల్లి దయాకర్‌రావు ఏడోసారి గెలుపు దిశగా అడుగులేస్తున్నారు. లంబాడా సామాజిక వర్గానికి చెందిన రెడ్యానాయక్ జనరల్ స్థానమైన డోర్నకల్ నియోజకవర్గంలో 1989 నుంచి 2004 వరకు గెలుస్తూ వచ్చారు. జనరల్ స్థానంలో గెలిచిన ఎస్టీ అభ్యర్థిగా రెడ్యానాయక్ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ఎస్టీ నియోజకవర్గంగా మారిన తర్వాత డోర్నక్‌లో 2009లో ఆయన ఓటమిపాలైనా 2014, 2018లో గెలుపొందారు. తాజాగా మరోసారి శాసనసభ ఎన్నికల్లో ప్రజా తీర్పు కోసం బరిలో నిలిచారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కూడా 1994 నుంచి వరుసగా ఓటమి ఎరగని నేతగా గుర్తింపు పొందారు. రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ తరువాత.. బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఒక ప్రత్యేకత ఉన్నది. అసెంబ్లీ చరిత్రలో ఒకే వ్యక్తి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి గోవర్ధన్ గెలిచారు. ఆర్మూర్, బాన్సువాడ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి గెలిచిన బాజిరెడ్డి ప్రస్తుతం ఐదోసారి ఎన్నికల బరిలో గెలుపు కోసం కసరత్తు చేస్తున్నారు. ఈ సారి పోటీచేస్తున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అభ్యర్థుల్లో రెండు నియోజకవర్గాల నుంచి గెలిచిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు (సిద్దిపేట, గజ్వేల్), ఎర్రబెల్లి దయాకర్‌రావు (వర్ధన్నపేట, పాలకుర్తి), కొప్పుల ఈశ్వర్ (మేడారం, ధర్మపురి), సబితా ఇంద్రారెడ్డి (చేవెళ్ల, మహేశ్వరం), తలసాని శ్రీనివాస్‌యాదవ్ (సికింద్రాబాద్, సతన్‌నగర్) ఉండటం విశేషం. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల్లో ఇద్దరు ఆరో టర్మ్ గెలుపు కోసం బరిలో నిలిచారు. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆరోసారి టిక్కెట్లు దక్కించుకున్నారు. ఈ ఎన్నికల్లో గెలవడం ద్వారా ఈ ముగ్గురు ఆరో టర్మ్ గెలిచినవారి జాబితాలో చేరనున్నారు. అలాగే స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి 1994, 1999, 2009, 2014, 2018లో ఐదు టర్మ్‌లు గెలిచారు. 2011 ఉప ఎన్నికల్లోనూ గెలిచిన చరిత్ర ఆయనది.

మానేరు రివర్ ఫ్రంట్ వస్తే ఇంకా ఉద్యోగ అవకాశాలు

- బిజెపి, కాంగ్రెస్ నాయకులు మాటలు నమ్మొద్దు
- యువత భవిష్యత్ బాగుడాలంటే కెసిఆరే మళ్లీ రావాలి

కరీంనగర్,అక్టోబర్13 : బీఆర్ఎస్ పార్టీనే మా భవిష్యత్తు అని ప్రజలు నమ్ముతున్నారు. వ్యవసాయానికి పనికిరాని భూములు ఇప్పుడు కాళేశ్వరం నీటితో కలకలాడుతున్నాయి. కరువు నుంచి అద్భుతమైన పంటలు పండే రోజులు వచ్చాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రా వాళ్లు కాంగ్రెస్, బీజేపీ ముసుగుతో వచ్చి తెలంగాణను మళ్లీ ఆంధ్రాలో కలపాలని చూస్తున్నారు. తెలంగాణ యువత భవిష్యత్తును కాపాడేది కేసీఆర్ మాత్రమే అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ వస్తే ఇంకా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఆంధ్రా ముసుగులో లీడర్లు వస్తున్నారు, నమ్మవద్దు. యువత భవిష్యత్తు బాగుండాలంటే కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. కరీంనగర్ ఇంకా అభివృద్ధి చెందాలంటే మరొక అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈటెల రాజేందర్ భయపడే హుజురాబాద్ లోనూ పోటీ చేస్తాను అంటున్నారు. బండి సంజయ్ గంజాయి ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. గంజాయిని ఎవరైనా ప్రోత్సహిస్తారా? కరీంనగర్ గంజాయి రహితంగా ఉండాలని సీపీకి ఇంతకు ముందే చెప్పామని గుర్తు చేశారు. సర్వేలన్నీ మాకే అనుకూలంగా ఉన్నాయి. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో విఫలం అయిందని విమర్శించారు. కర్ణాటకలో పథకాలు అమలు చెయడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఆరు గ్యారంటీలు ఎలా చేస్తారని కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదు. ఈటెల సీఎం ఎలా అవుతాడని ప్రశ్నించారు.

కెసిఆర్ రాకతో మారనున్న కామారెడ్డి

గజ్వేల్ తరహా అభివృద్ధికి బాటలు

9 ఏళ్లలో ఎక్కడా చేయని విధంగా పథకాలతో అభివృద్ధి

ఎమ్మెల్యే గంప గోవర్ధన్ వెల్లడి

కామారెడ్డి,అక్టోబర్13 : కెసిఆర్ గెలుపుతో కామారెడ్డి ముఖచిత్రం మారుతుందని ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. గజ్వేల్ తరహాలో ఇక్కడ అభివృద్ధి జరగగలదని అన్నారు. భవిష్యత్తులో కామారెడ్డి గజ్వేల్ తరహాలో అభివృద్ధి చెందడం ఖాయమని వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. కేసీఆర్ కామారెడ్డికి వస్తే జిల్లాలోని ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలు కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా మొత్తం సమగ్ర అభివృద్ధి బాట పడుతుందని అన్నారు. 9 ఏళ్లలోనూ కేసీఆర్ ప్రభుత్వం కామారెడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నందున ఇక్కడి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణలో కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ చేయని, ఎన్నికల మేనిఫేస్టోలో ఇవ్వని హామీలను కూడా కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుతంగా ప్రగతి సాధించిందన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెలు, చేపల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సబ్సిడీతో గొర్రెలు, చేపలు పంపిణీ చేయడంతో గొల్లకుర్మ, మత్స్యకారులు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. మత్స్యకారులు, దళారుల చేత మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపలను అమ్ముకునేందుకు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. త్వరలోనే కామారెడ్డి జిల్లాలోని ఆయా పట్టణ కేంద్రాల్లో మత్స్యకారులు చేపలు అమ్ముకునేందుకు చేపల మార్కెట్‌ల నిర్మాణం కొనసాగుతుందన్నారు. ఈ ఎన్నికలతో బీజేపీ ప్రభుత్వం కొత్త డ్రామాలు మొదలుపెట్టిందని అన్నారు. 9 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఏమి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రం నుంచి ఒక కేంద్ర మంత్రి, నలుగురు ఎంపీలు ఉన్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి ఒక పెద్ద ప్రాజెక్టునైనా తీసుకువచ్చారా అని గంప నిలదీశారు. కేవలం మత రాజకీయాలు చేస్తూ కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తుందే తప్ప ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధికి పాటు పడడం లేదని మండిపడ్డారు.

మంత్రి వేముల మాతృమూర్తి మంజులమ్మకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నివాళి

వేముల కుటుంబానికి సంతాపం తెలిపిన సిఎం

వేముల మంజులమ్మ నివాళులర్పించిన ఎంఎల్‌సి కవిత

హైదరాబాద్,అక్టోబర్13 : రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ భౌతిక కాయానికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నివాళులర్పించారు. నిజామాబాద్ జిల్లా వేల్పూరులోని మంత్రి నివాసానికి వెళ్లి మంజులమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మంత్రి వేములను, ఆయన కుటుంబసభ్యులను సీఎం పరామర్శించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ వెంట స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా, మంజులమ్మ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు సీఎం కేసీఆర్ ఇవాళ ఉదయం ప్రగతిభవన్ నుంచి వేల్పూర్‌కు చేరుకున్నారు. మంత్రి వేముల మాతృమూర్తి మంజులమ్మ (77) అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆమె హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మంజులమ్మకు గతంలో బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ జరిగింది. ఆ తర్వాత కోలుకున్నప్పటికీ మళ్లీ ఆరోగ్యం క్షీణించడంతో మృతిచెందారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ మృతిపట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంతాపం ప్రకటించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా వేల్పూరులో మంత్రి కుటుంబసభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంజులమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

ఓటమి భయంతోనే ఈటల రెండు చోట్ల పోటీ

- దమ్ముంటే గజ్వేల్ ఒకేచోట చేయాలి
- భూ కబ్జాలు,మతతత్వ పార్టీలకు అధికారం ఇవ్వొద్దు : మంత్రి గంగుల

కరీంనగర్, అక్టోబర్13 : బీజేపీ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు దమ్ము, ధైర్యం ఉంటే ఒకేచోట పోటీ చేయాలని, ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీ చేస్తానని చెబుతున్నాడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్(విమర్శించారు. దమ్ముంటే గజ్వేల్‌లో ఒకే చోట పోటీ చేయాలని రెండు చోట్ల చేయాల్సిన అవసరం ఎందుకని ప్రశ్నించారు. శుక్రవారం కొత్తపల్లి మండలం చింతకుంటలో జరిగిన బీఆర్ఎస్ యువత ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేస్తానన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఈటలకు దమ్ముంటే గజ్వేల్‌లో మాత్రమే కేసీఆర్ పై పోటీ చేయాలని, హుజురాబాద్‌లో కూడా బరిలో నిలుస్తానని చెప్తున్నాడంటే ఓటమి భయంతోనే అలా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ బీఫారాలు ఢిల్లీలో ఒకే చోట సిద్ధమవుతాయని, ఈ రెండు పార్టీలు కలిసే ఉంటాయని మంత్రి గంగుల ఆరోపించారు. బీజేపీకి తెలంగాణలో గుండు సున్నా వస్తుందని, ఆ భయంతోనే ఈటల రాజేందర్ రెండు చోట్ల పోటీ చేస్తానని చెబుతున్నాడు. మతతత్వ పార్టీలకు, భూ కబ్జాలకు పాల్పడే పార్టీలకు అధికారం ఇవ్వొద్దని కోరారు. ఆంధ్రానేతలపై మరోసారి మంత్రి గంగుల కమలాకర్ విరుచుకపడ్డారు. వైఎస్ షర్మిల, కేఏ పాల్, కేవీపీ రామచందర్ రావు, కిరణ్ కుమార్ రెడ్డిలకు తెలంగాణాలో ఏం పని అంటూ ప్రశ్నించారు. వారిని అసలే నమ్మొద్దని బీజేపీ ముసుగులో వచ్చి త

జిఎస్టీ వాతలు ఎన్నికల ఎజెండా కావాలి !

కోట్లాదిమంది హిందువులు పరమ పవిత్రంగా భావించే గంగాజలంపై కేంద్రప్రభుత్వం 18 శాతం జీఎస్టీ విధించాలనుకోవడం దారుణం కాక మరోటి కాదు. ఇది భారతీయులకే కాదు..కోట్లాదిగా ఉన్న ప్రపంచంలోని హిందువులకు కూడా అవమానకరమైన నిర్ణయంగా చూడాలి. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ దోపిడీకి, కపటత్వానికి ఇది పరాకాష్ఠ. గంగ మనకు పరమపవిత్ర నది. గంగాజలం అంతకన్నా పరమపవిత్రం. జీవితం లో ఒక్కసారయినా గంగా స్నానం చేయాలని, గంగతీర్థం పుచ్చుకోవాలని హిందువులు భావిస్తారు. సాధారణ హిందువుకు పుట్టుక నుంచి మరణం వరకూ తల్లి గంగానది ప్రాధాన్యం సాటిలేనిది. అలాంటి గంగాజలంపైనే 18 శాతంజీఎస్టీ విధించాలనుకోవడం దుర్మార్గం. గంగాజలాన్ని ఆర్డర్ చేసి తెప్పించు కోవాలనుకునే వారికి ఇది భారమే. దీన్ని పట్టించుకుని నిలదీయాల్సిన తరుణం ఆసన్నమైంది. అయితే గంగాజలంపై జీఎస్టీ విధించటం లేదని పరోక్ష పన్నులు, కస్టమ్స్ సెంట్రల్ బోర్డు (సీబీఐసీ) 'ఎక్స్'లో వెల్లడించింది. అయితే నిప్పులేనిదే పొగరాదు. ఇప్పటికే పలు రకాల వస్తువులపై జిఎస్టీ విధించి ప్రజల నడ్డి విరుస్తోంది మోడీ ప్రభుత్వం. ఆరోగ్య బీమా, సాధారణజీవిత బీమా పథకాలపైనా జిఎస్టీ విధించడం సామాన్యులకు మోయలేని భారంగా మారింది. జిఎస్టీ తదితర పన్నులపై సమీక్షించాలి. అలాగే జిఎస్టీ వాయింపు అన్నది ఎన్నికల ఎజెండా కావాలి. ప్రజలంతా తమను నమ్ముతున్నారన్న భ్రమలో మోడీ జిఎస్టీ ద్వారా వేస్తున్న భారం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. ఇప్పుడు జరుగబోతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో జిఎస్టీపై బిజెపిని ఆయా రాష్ట్రాల ప్రజలు నిలదీయాలి. మొత్తంగానే వివిధ రకాల జిఎస్టీ వాయింపులపై విపక్షాలు కూడా తమ వైఖరిని స్పష్టం చేయాలి. ఐదురాష్ట్రాల ఎన్నికల పక్రియ డిసెంబర్ మొదటి వారంలోనే ముగియనున్నది. ఐదు రాష్ట్రాల్లో నూ నవంబర్ నెలాఖరు లోపే పోలింగ్‌ను ముగించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. బహుశా, డిసెంబర్‌లో ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశా లకు ఒక కీలకమైన ఎజెండాను మోదీ సర్కార్ నిర్ణయించుకుని ఉండవచ్చు. అంతకుముందే ప్రభుత్వ ఎజెండా ఏమిటన్నది ప్రజలు నిర్ణయించాలి. ఎక్కడికక్కడ జిఎస్టీపై ఇకనుంచి చర్చ జరగాలి. జిఎస్టీతో జరుగుతున్న వాతలపైనా చర్చించాలి. వివిధ రంగాల ద్వారా ప్రజలపై ఎలా భారం పడుతుందో చర్చించాలి. విపక్షాలు కావచ్చు..ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు కూడా దీనిపై ప్రజల్లో చర్చ చేయాలి. ఐదు రాష్ట్రాల్లోనూ అక్టోబర్ 9 నుంచి రెండు నెలల పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. ఫలితాలు ఎలావున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టి ఇప్పటికే వచ్చే వేసవిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపైనే ఉన్నదని చెప్పక తప్పదు. ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, నిర్వహణను ఆయన ఇప్పటికే 'మోదీ కేంద్రీకృత ఎన్నికలు'గా మార్చారు. అందువల్ల ఆయా రాష్ట్రాల్లో జిఎస్టీ వల్ల కలుగుతున్న అనర్థాలను చర్చించాలి. ఎక్కడిక్కడ బిజెపి నేతలను నిలదీస్తూ వారి అభిప్రాయాలను కూడగట్టాలి. ఇలా ఎన్నికల్లో ప్రజల బాధలను ప్రభుత్వానికి ఎజెండాగా చేయాలి. ప్రస్తుత ప్రచార సరళిని సార్వత్రిక ఎన్నికల వరకూ కొనసాగించాలి. జిఎస్టీ బాదుడు విషయంలో మోదీని ఢీకొనడంపై దృష్టి మరింతగా సారించాల్సి ఉంది. ఐదు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలకు ఒక వేళ విజయాలు లభించినా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిఎస్టీపై వాటి వైఖరి ఏంటన్నది నిలదీయాలి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఈ అయిదు రాష్ట్రాల్లో ఓడిపోయింది. ఉత్తర భారతంలో హిందీ ప్రాంతాలైన మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం హస్తగతం చేసుకుంది. తెలంగాణలో కేసీఆర్ రెండవసారి అధికారానికి వచ్చారు. మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్‌నే యథాప్రకారం విజయం వరించింది. 2018లో మధ్యప్రదేశ్,

ఛత్తీస్గఢ్‌లలో అంతకు ముందు 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీని ఓడించినందుకు, రాజస్థాన్‌లో అధికారంలోకి వచ్చినందుకు కాంగ్రెస్ తనకు తిరుగులేదని భావించింది. కానీ మధ్యప్రదేశ్‌లో అధికారన్ని కాంగ్రెస్ నుంచి బిజెపి హస్తగతం చేసుకుంది. ఈ క్రమంలో మోడీ ఘన విజయాలపైన కాకుండా మోడీ వైఫల్యాలను ప్రజలు ఎజెండాగా చేసుకోవాలి. అప్పుడే మోడీ కళ్లు తెరిచి ప్రజలవైపు చూస్తారు.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై తప్పకుండా పడుతుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీకి, ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలను కత్తిమీద సాములా ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావాలి. ప్రజలు తమ కట్టిన పన్నులతో అధికారంలో ఉన్న వారు సరదాలు తీర్చుకునే దుస్థితి పోవాలి. ఈ సారి 'ఇండియా' కూటమి సంఘటితం కావడంపై కాకుండా మోడీ జిఎస్టీ వాయింపులపై ప్రజలతో కలసి పోరాడాలి. కేవలం వివిధ రంగాలపై జిఎస్టీ ఎంతటి దుష్ప్రభావం చూపుతుందో చర్చించాలి.

అప్పుడే వారి కూటమిన ప్రజలు నమ్ముతారు. బీజేపీకి ఎప్పటిలా మోదీ ఆకర్షణ, జాతీయ వాదం, హిందూత్వ, డబుల్ ఇంజన్ సర్కార్‌తో పాటు ప్రతిపక్షాల అవినీతి, కుటుంబపాలనపై విరుచుకుపడడం ప్రధాన అస్త్రాలుగా ఉన్నాయి. తాజాగా మహిళా రిజర్వేషన్‌ను ఉపయోగించుకోవడానికి కూడా ప్రయత్నిస్తోంది. కనుక ఇవి సమస్యలు కాదని, అసలు సమస్య ప్రజలపై భారం మోపుతున్న జిఎస్టీ అని నిరూపించాలి. ప్రజలు చైతన్యం కాకుంటే పాలకులు ఎప్పుడూ స్వారీ చేస్తూనే ఉంటారు. అలా జరక్కుండా ప్రజలు ఆలోచన చేయాలి. వారి తాయిలాలకు లొంగకుండా సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగగలిగితే భారత ప్రజాస్వామ్యం మనగులుగుతుంది.

బిజెపి హిందుత్వ ఎజెండాకు విరుగుడు

- కులగణనతో మోడీని దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యూహం
- ఐదు రాష్ట్రాల్లో ఫలితాల ఆధారంగా జాతీయ ఎజెండా

న్యూఢిల్లీ,అక్టోబర్13 : తాము కోల్పోయిన ఓబీసీ, దళిత, ఆదివాసీ, మైనారిటీ ఓటు బ్యాంకును తిరిగి పొందేందుకు కాంగ్రెస్ ఒక పథకం ప్రకారం ప్రయత్నిస్తోంది. కులగణన అంశాన్ని ఆధారంగా అందలం ఎక్కాలని చూస్తోంది. బిహార్‌లో కులాల ఆధారంగా జరిగిన సర్వే ప్రకటించిన తర్వాత దేశంలో కాంగ్రెస్‌కు ఒక బలమైన సైద్ధాంతిక భూమిక లభించింది. మోదీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును మోదీ ఆమోదింపజేశాక,మహిళా ఓటు బ్యాంక్ దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది.ఈ క్రమంలో ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని మరింత పటిష్ఠం చేసుకునే అవకాశాన్ని కులగణన ద్వారా పొందాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో దీనిని జాతీయ ఎజెండా చేయాలని ప్రయత్నిస్తున్నాయి. హిందూత్వ ప్రభావ పరిధిలోంచి ఆయా కులాలు బయటపడకుండే చూడాలన్నది మోదీ నాయకత్వంలోని బీజేపీ లక్ష్యంగా ఉంది. కులగణన ద్వారా హిందువులు విభజనకు గురికాకుండా ఐక్యం చేయాలన్నది మోడీ ఆలోచన. దానిని గండికొట్టి లబ్దిపొందాన్నది కాంగ్రెస్ ఎజెండా. అయితే కులాల అస్తిత్వాన్ని, వాటికి లభిస్తున్న అవకాశాలను ఒక చర్చనీయాంశంగా మార్చి తమకు అనుకూలంగా మార్పు చేసేందుకు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఒక రకంగా ప్రతిపక్షాల ఎజెండా బీజేపీ హిందూత్వ వాదానికి ఒక సవాల్ లాంటిదనే చెప్పలి. కాంగ్రెస్ విషయానికి వస్తే కర్ణాటక ఎన్నికల్లోనే సామాజిక న్యాయాన్ని తన అస్త్రంగా ఉపయోగించుకుంది. అదే అస్త్రాన్ని ఇప్పుడు జాతీయ స్థాయిలో ఉపయోగించుకునేందుకు వ్యూహరచన చేస్తోంది. కులజనగణన నిర్వహించాలని కాంగ్రెస్ తాజాగా డిమాండ్ చేయడం అందులో భాగమే. మహిళా రిజర్వేషన్‌లోనూ ఓబీసీలకు సైతం కోటా కావాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనాభాకు తగ్గట్లుగా ఆయా వర్గాలకు హక్కులు లభించాలని డిమాండ్ తెరపైకి తేవడంలో కాంగ్రెస్ ఓటుబ్యాంక్ రాజకీయం దాగివుంది. తమ నలుగురు ముఖ్యమంత్రుల్లో ముగ్గురు ఓబీసీలేనని రాహుల్ ఉద్దేశపూర్వకంగా ప్రకటించారు. ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 45 శాతం ఓబీసీలు ఉన్నారు. ఆ రాష్ట్రంలో కమల్‌నాథ్ 15 నెలల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఓబీసీ కోటాను 14 నుంచి 27 శాతానికి పెంచారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించడానికి రెండు రోజుల ముందే రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ తన రాష్ట్రంలో కూడా కుల జనగణన జరిపిస్తానని ప్రకటించారు. ఓ సర్వే ప్రకారం రాజస్థాన్‌లో కూడా 35 నుంచి 40 శాతం ఓబీసీలు ఉన్నారు. ఈ వర్గాలు అధికంగా ఉన్న రాజస్థాన్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూల ఫలితాలు లభిస్తే అది జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పూర్వవైభవానికి దారితీసే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వ్యూహంగా ఉంది. గతంలో మండల్ కమిషన్‌ను సమర్థించిన పార్టీలన్నీ ఇప్పుడు 'ఇండియా' కూటమిలో ఉండడం ద్వారా కులగణనకు డిమాండ్ పెరిగింది. మధ్యప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రత తెలిసినందువల్లే బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం కల్పిస్తానని ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు దశాబ్దాలుగా నిరుద్యోగాన్ని అరికట్టలేని ముఖ్యమంత్రి ఇప్పుడేమి చేయగలరన్నది కాంగ్రెస్ నిలదీస్తోంది. దేశంలో ఇతర పార్టీల ప్రభుత్వాలు ఉచితాలు అమలు చేస్తుంటే తీవ్రంగా విమర్శిస్తున్న మోదీ మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం పేరుతో బలహీన వర్గాలకు చెందిన ప్రతిమహిళ కూ నెలకు రూ. 1500 చొప్పున ఇస్తానని వాగ్దానం చేశారు. విద్యార్థులకు ఈ-స్కూటీలు పంచుతానని, అంగన్‌వాడీ వర్కర్లకు, పంచాయితీ అధ్యక్షులకు గౌరవ వేతనం పెంచుతానని శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించడం చూస్తుంటే అక్కడ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అందుకే బిజెపి అవలంబిస్తున్న హిందుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలను అడ్డుకోవడానికి కాంగ్రెస్ కులగణన రాజకీయంతో పాచిక వేసింది. ఇందులో ఎవరు విజయం సాధిస్తారో చూడాలి.

నేను కేసీఆర్ కుమార్తెగా గర్వపడుతున్నాను

రాజకీయ వారసత్వాలను గౌరవిస్తాం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,అక్టోబర్13:తాను సీఎం కేసీఆర్ కుమార్తెగా గర్వపడుతున్నానని, తాము రాజకీయ వారసత్వాలను గౌరవిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. ఒక టీవీ ఛానల్ నిర్వహించిన సమ్మిట్‌లో ఆమె చేసిన ప్రసంగపు వీడియోను జతచేస్తూ ఈ మేరకు శుక్రవారం కల్వకుంట్ల కవిత ట్వీట్ చేశారు.బీజేపీతో అంటకాగినప్పుడు పలు పార్టీల్లో వారసత్వ రాజకీయాలు బీజేపీకి కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. బీజేపీకి లొంగితేనే కుటుంబ పార్టీలు ఆ పార్టీకి ఆమోదయోగ్యమా ? అని కవిత ప్రశ్నించారు. అయితే, ఒక టీవీ సంస్థ నిర్వహించిన సదస్సులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎండగడుతూ కవిత చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడులో కూడా వైరల్ అవుతున్నాయి. ఎమ్మెల్సీ కవితకు తమిళనాడు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కవిత చేసిన ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దృష్టి మళ్లింపు రాజకీయాలు చేస్తుండటమే కాకుండా ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వదని, గత పది సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం రూ. 100 లక్షల కోట్ల అప్పు తెచ్చిందని, ఇచ్చిన హామీలను అమలు చెయ్యకపోవడమే కాకుండా దక్షిణాది రాష్ట్రాలకు ప్రత్యేకంగా ఎటువంటి ప్రాజెక్టులు మంజూరు చేయడం లేదని సదస్సులో కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. బీజేపీ హిందుత్వ రాజకీయాలను సమర్ధవంతంగా ఎండగట్టారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యలను సమర్థిస్తూ తమిళ ప్రజలు పెద్ద ఎత్తున ట్వీట్లు చేశారు. వాస్తవాలు, గణాంకాలతో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నమలైకు కల్వకుంట్ల కవిత గట్టిగా సమాధానం ఇచ్చారని ఆ ట్వీట్లలో పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు అంటూ విమర్శించే అర్హత బీజేపీకి లేదని స్పష్టం చేశారు. మరొకవైపు, బీజేపీ ప్రభుత్వాన్ని ఎండగడుతూ కవిత చేసిన వ్యాఖ్యలను ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ సమర్ధించారు. కవిత మాట్లాడిన వీడియోను ట్వీట్ చేసిన ఆయన కవిత మంచి క్లాస్ తీసుకున్నారు అంటూ పేర్కొన్నారు.

బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటే

ప్రత్యేక రాష్ట్రంలో ఒకే కుటుంబానికి లబ్ధి

ఎన్నికల్లో కళ్లు తెరవకపోతే మరింత దోపిడీ

జంగా రాఘవరెడ్డి

హనుమకొండ,అక్టోబర్13 : తెలంగాణ రాష్ట్రం ఎవడి పాలయ్యిందిరో.. దొరల పాలయ్యిందిరో అన్నట్టుంది ఇక్కడి ప్రజల పరిస్థితి అని డీసీసీబీ మాజీ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇస్తే.. నేడు కేసీఆర్ కుటుంబం తామే తెచ్చామని చంకలు గుద్దుకుంటోందని దుయ్యబడ్డారు. గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ కేయూ రోడ్డులోని శారద గార్డెన్స్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రకటిం చిన (6) గ్యారెంటీ పథకాలపై మహిళల కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ మళిదశ ఉద్యమంలో 1400 మంది ఉద్యమకారులు అమరులైతే తెలంగాణ ఎవడిపాలైంది అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఇప్పిస్తానని ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత ఒక్క పక్కా ఇళ్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. వరంగల్ పశ్చిమలో ఇప్పటివరకు ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారో బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. వరదలు వస్తే ప్రజలను కాపాడలేని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయభాస్కర్.. పేదల ఓట్లను చేజిక్కించుకునేం దుకు ప్రతీ కాలనీ పర్యటించడం హాస్యాస్ప దంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే సబ్సిడీ పథకాలు మొదలయ్యాయని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమలో తనను గెలిపిస్తే సొంత ఖర్చులు రూ.50కోట్లతో అన్ని సౌకర్యాలతో కూడిన ఆస్పత్రి నిర్మించి ప్రజలకు ఉచితంగా సేవలందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొడిపాక గణేశ్‌కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గండ్ల శ్రవంతి, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలి, నాయకులు కట్ల శ్రీనివాస్, అర్షం అశోక్, కత్తుల కవిత, రంగనాథ్ పాల్గొన్నారు.

సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

దురాశ దుఃఖానికి చేటు

రాఘవరావు అనే ఒక పెద్ద భూస్వామి. అతడు 100 ఎకరముల ఆ సామి. అతని పంట పొలాలలో పని చేస్తూ వేలమంది బ్రతుకుతున్నారు. రాఘవరావు పిలిస్తే పలికే వ్యక్తి రంగన్న. అతడు రాఘవరావు ఇంటిలో ఉండి అన్ని పనులు చూసుకుంటాడు, బజారులో కూరలు తేవడం, తోట పనులు, పశువుల సంరక్షణ, అన్నీ చేస్తూ ఉంటాడు. రంగన్న చాలా మంచి మనిషి. రంగన్న భార్య గడసరిది. దురాశ ఎక్కువ. రంగన్నని రోజు పెద్దాయన ఇంటికి కూరలు తెచ్చినప్పుడు వారి డబ్బులతో మనకి కూడా కూరలు తేవాలి, మరియు నీ జీతం ఎక్కువ పెంచమను అంటూ రోజు తగాదా పడుతుంది ఆమె.

కానీ,,! రంగన్న ఒక్కరోజు కూడా తన వ్యక్తిత్వాన్ని, మంచి బుద్ధిని పోగొట్టుకోలేదు.

రాఘవరావు రంగన్నని బాగా గమనించి, ఇలాంటి మంచి వ్యక్తి, ఇంత నమ్మకమైన వ్యక్తి ఎక్కడ దొరకడు అని మనసులో అనుకుంటాడు.

ఒకరోజు రంగన్నని, అతడి భార్యని పిలిచి మన తోటలో ఒక ఇల్లు కడతాను ఆ ఇంటి పనిని మీరిద్దరూ దగ్గర ఉండి చేయించండి అని పెద్దాయన అన్నారు.

రంగన్న అలాగే బాబు గారు...! అని ఇంటికి వెళ్లి తన భార్యతో ఇల్లు మాట చెప్పాడు. రంగన్న భార్య దగ్గర ఉండి తోటలో ఇల్లు పని ఇద్దరం చేయిద్దాం అని ఒప్పుకుంది.

తోటలో ఇల్లు కట్టడం ప్రారంభించారు ఇంటి పనికి కావాల్సిన డబ్బులు రంగన్నకి ఇచ్చాడు పెద్దాయన. రంగన్న భార్య అన్ని నాణ్యత తక్కువ ఉన్న వస్తువులు తెప్పించి ఇల్లు పని పూర్తి చేసింది. పెద్దాయన ఇచ్చిన డబ్బులు దురాశతో రంగన్న భార్య మిగులుచుకుంది. ఆ విషయం రంగన్నకి మాత్రం తెలియదు.

బాబు గారు,..! ఇల్లు పని పూర్తి అయ్యింది అని చెప్పాడు రంగన్న

ఒకరోజు రంగన్నని అతడి భార్యని పిలిచి తోటలో ఇల్లు నీకోసమే కట్టించాను అని రాఘవరావు గారు చెప్పారు.

ఒరేయ్ రంగన్న..! మా నౌకరీ అంతా నిస్వార్థ బుద్ధితో చేస్తున్నావురా! నేను ఎంత జీతం ఇస్తే అంతే తీసుకుంటున్నావు. నీలాంటి మంచి వ్యక్తికి నేను ఎప్పుడూ మరువలేను అందుకు సంతోషముతో ఇంటి తాళాలు తీసుకుని ఆనందంగా బ్రతకండి రా అని పెద్దాయన అన్నారు. రంగన్న భార్య ఒక్కసారిగా ఉలిక్కిపడింది...అప్పుడు రంగన్నతో తను చేసిన దురాశ పనిని చెప్పింది. నాకు తగిన శాస్తి జరిగింది అని బాధపడింది అందుకే...(దురాశ దుఃఖానికి చేటు).... అన్నారు పెద్దలు. అని రంగన్న భార్యని గట్టిగా మందలించాడు.....

-బల్ల కృష్ణ వేణి

పలాస

ఊరూవాడా ఇక బతుకమ్మ సందడి

పల్లె పడచుల రాకతో ఉప్పొంగనున్న తెలంగాణ

వరంగల్,అక్టోబర్13 : పూలపండగ బతుకమ్మకు తెలంగాణలో రంగం సిద్ధం అయ్యింది. శనివారం నుంచి వక ఊరూవాడా బతుకమ్మ వేడుకలతో ఆడపడచుల సందడి కానరానుంది. పూలను బతుకమ్మగా, బొడ్డెమ్మగా కొలిచే అద్వితీయ సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతం.తెలంగాణ అంటేనే జాతర, పండుగలు, బహుజన దేవతారాధన. ఇక్కడి చెట్టు, పుట్ట, చేను, చెలక, పిట్ట, పువ్వు... అన్నిటికీ ఒక చరిత్ర ఉంటుంది. బతుకమ్మలో ఉపయోగించే గునుగు, తంగేడు, గుమ్మడి లాంటి అనేక పుష్పాలు చెరువు నీటిని శుద్ధి చేస్తాయి. పండుగ కొనసాగుతున్న రోజుల్లో పంచే ఫలహారాలలో ఖనిజ, విటమిన్ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. లయబద్ధమైన పాదపు కదలికలు, లలితమైన చప్పట్ల మోతలు, అద్భుతమైన సారస్వత విలువలు గల పాటలతో... రసరమ్య మోహన గీతాలతో ఒక అలౌకిక ప్రపంచంలో విహరిస్తున్న అనుభూతి కలుగుతుంది. ప్రేమలు, ఆప్యాయతలు, మానవ సంబంధాలను చిక్కబరిచే బతుకమ్మ చిరకాలం వర్ధిల్లుతూనే ఉంటుంది.కాకతీయ సామ్రాజ్య పాలకులు తెలంగాణ అంతటా చెరువులను తవ్వించడం ఒక ప్రధానమైన పనిగా పెట్టుకున్నారు. చెరువులను అభివృద్ధి ప్రతీకలుగా భావించారు. అప్పటి నుంచి ఈ సంప్రదాయాన్ని జానపదులు కాపాడుతూ వస్తున్నారు. చిరు మార్పులతో ఆనాటి పండుగను నేటికీ జరుపుతున్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండేది... చెరువుల వల్లే కాబట్టి అందరూ కలిసి ఏడాదికొకసారి చెరువులకు పూలతో కృతజ్ఞతలు చెప్పేవారు. అందుకే బతుకమ్మ... చెరువుల పండుగ. పండుగ జరిపే నాటికి వర్ష ఋతువు ముగింపులో ఉంటుంది. చెరువులు, కుంటలు నీలి బంగారంతో నిండి ఉంటాయి. ఎటు చూసినా ఆకుపచ్చ రంగు కనిపిస్తూ ఉంటుంది. రకరకాల పుష్పాలు విరబూసి నేలపై సింగిడి ఏర్పడుతుంది. ఔషధాలు నిండిఉండే రంగురంగుల పూలన్నింటినీ సేకరించి..వాటన్నింటినీ ఓ పద్ధతి ప్రకారం శివలింగాకృతిలో పేరుస్తారు. బతుకమ్మని చిన్నగా తయారుచేసినా, పెద్దగా తయారు చేసినా ఆకృతి మాత్రం అదే ఫాలో అవుతారు. దీనివెనుకున్న ఆంతర్యం ఏంటో వివరిస్తూ ఓ పురాణ గాథ ప్రచారంలో ఉంది.. బతుకమ్మని శివలింగాకృతిలో పేర్చడం వెనుక ఓ పురాణగాథ ప్రచారంలో ఉంది. తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించేవారు. వేములవాడ చాళుక్యుల సామంతులుగా ఉండేవారు. క్రీ.శ 973లో చాళుక్య రాజైన తైలపాడు.. రాష్ట్రకూటుల చివరి రాజైన కర్కుడిని వధించి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పి కుమారుడు సత్యాశ్రయుడికి పట్టాభిషేకం చేయించాడు. అప్పుడు వేములవాడలో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వరి దేవాలయం ఉంది. ప్రజలు అమ్మవారిని విశేషంగా ఆరాధించేవారు. చోళరాజులకు కూడా రాజరాజేశ్వరి అమ్మవారంటే అంతులేని భక్తి. క్రీ.శ 985 నుంచి 1014 వరకు రాజ రాజ చోళుడు రాజ్యాన్ని పరిపాలించేవాడు. ఆ తర్వాత వచ్చిన రాజేంద్ర చోళుడు...సత్యాశ్రయుడిని యుద్ధంలో ఓడించి వేములవాడలోని రాజరాజేశ్వరి ఆలయాన్ని కూల్చేశాడు. ఈ ఆలయంలోని ఉన్న భారీ శివలింగాన్ని రాజేంద్ర చోళుడు తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. ఆ శివలింగాన్ని 1010లో నిర్మించిన బృహదీశ్వరాలయంలో ప్రతిష్ఠించారు. పార్వతిసమేతుడై ఉన్న శివలింగాన్ని వేరుచేసి రాజేంద్ర చోళుడు బృహదీశ్వరాలయంలో ప్రతిష్ఠించినట్టు తమిళ శిలాశాసనాల్లోనూ ఉందని చెబుతారు.వేములవాడ నుంచి శివలింగాన్ని వేరుచేసి తంజావూరులో బృహదీశ్వరాలయంలో ప్రతిష్ఠించడం ఇక్కడి ప్రజలను కలిచివేసింది. బృహదమ్మ(పార్వతీ దేవి) నుంచి శివుని లింగాన్ని వేరుచేసినందుకు దుఃఖిస్తూ...తమ బాధను చోళులకు తెలియజేసేందుకు శివలింగాకారంలో పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలు పెట్టారు. అప్పటి నుంచీ ఏటా బతుకమ్మను ఇలా పూలతో పేర్చి మధ్యలో గౌరమ్మని తలపించేలా పసుపుముద్దను పెడతారు. పరమేశ్వరుడి కోసం అమ్మవారు ఎదురుచూస్తోందని..జాములు గడిచినా శివుడు ఇంకా రాలేదంటూ ఈ పాట పాడతారు. ఏటా ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమికి ముందురోజు వచ్చే అమావాస్య అంటే భాద్రపద అమావాస్య రోజున ఎంగిలి పూల బతుకమ్మ పేరుతో ప్రారంభమై దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. అంటు వ్యాధులు, కరువు కాటకాల బారినుంచి ప్రజల్ని కాపాడాలని ప్రార్థిస్తూ ప్రకృతి గౌరిని ఆటపాటలతో పూజించే వేడుకే బతుకమ్మ.

వేతన సవరణ సంఘం ఏర్పాటు హర్షణీయం

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజామంటలు): ఎన్నికల కోడ్ రాక ముందే ఉద్యోగులు,పెన్షనర్ల కోసం వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసి యేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శు క్రవారం జిల్లా కార్య వర్గ సమావేశం స్థానిక సంఘ కార్యా లయంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లా డుతూ.... ఉద్యో గుల, పెన్ష నర్ల పట్ల ప్రభుత్వంకు ఉన్న నిబద్ధత, స్నేహ పూర్వక చొర వకు నిదర్శనం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఏర్పాటు అన్నారు. కాగా తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శిని కలిసి 18 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, రావాల్సిన డి.ఏ.లు మంజూరు చేయాలని కోరామన్నారు. ఈ సమా వేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధి కారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు పి.సి. హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, ఎం.డి. యాకూబ్, మహిళా కార్య దర్శి బోబ్బాటి కరుణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల యూనిట్ అధ్యక్షుడు పబ్బా శివానందం, ఉప్పు గళ్ల మురళి తది తరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎల్ రమణ నేతృత్వంలో జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావవసంత సురేష్.ఈ సందర్భంగా ఎల్. రమణ మాట్లాడుతూ. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం శ్రమించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు పోవాలని,ఎమ్మెల్యే సంజయ్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

మద్దునూర్ లో దళితుల ఆందోళన

బిఆర్ఎస్ మండలాధ్యక్షుడిని నిలదీసిన దళితులు

బుగ్గారం అక్టోబర్ 13 (ప్రజామంటలు): దళితబంధు జాబితాలో తమ పేరెందుకు లేదని బుగ్గారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మద్దునూర్ గ్రామ ఎంపిటిసి గాలిపెల్లి మహేష్ ను శుక్రవారం దళితులు మద్దునూర్ లో నిలదీశారు. మద్దునూర్ గ్రామ దళితులు రెండవ విడత దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలో బీఆరెస్ నాయకులు రాజకీయ పక్షపాత వైఖరిని ప్రదర్శించారని ఆరోపించారు. బీఆరెస్ నాయకులు వారి బంధువులకే జాబితాలో చోటు కల్పించారని అర్హులైన పేదలకు అన్యాయం చేశారని మండి పడ్డారు. గ్రామ సర్పంచ్ బత్తుల తిరుపతి, గ్రామ పెద్ద సతీష్ రావులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పీఏ తో మాట్లాడించి ప్రకటించిన జాబితాను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో దళితులు ఆందోళనను విరమించారు.

బీసీల జనాభా ఆధారంగా బీసీలకు 72 ఎమ్మెల్యే టికెట్స్ ఇస్తారా, ఇవ్వరా?

గొల్లపల్లి అక్టోబర్ 13 (ప్రజామంటలు): బీసీల జనాభా ఆధారంగా బీసీలకు 72 ఎమ్మెల్యే టికెట్స్ ఇస్తారా! ఇవ్వరా!! బి ఆర్ ఎస్ బిజెపి కాంగ్రెస్ టిడిపి డిఎస్పి బీఎస్పీ సిపిఐ సిపిఎం జనసేన పార్టీలను "డిమాండ్" చేస్తున్నాము. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవ్ రామ్ మాట్లాడుతూ.... తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు జాతీయ పార్టీలు ప్రస్తుతము బీసీ జపము చేస్తున్నాయి ఈ పార్టీలకు బీసీల మీద ప్రేమ ఉన్నట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీల జనాభా ఆధారంగా 72 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నాము మా జాతీయ బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు నిత్యము అన్ని రాజకీయ పార్టీలను కలిసి మా యొక్క డిమాండ్లను వారి ముందు పెడుతున్నారు!! మేము కోరిన అన్ని టికెట్లు ఇచ్చే పార్టీలకే బీసీల మద్దతు ఉంటుంది లేదంటే అన్ని పార్టీలపై సమరభేరి మోగిస్తామని హెచ్చరిస్తున్నాము ఇంకా ఎన్ని నాళ్ళు అగ్రకులాల పెత్తనం ఇక చాలదా ఎన్ని యుగాలుగా మమ్ములను అణచి వేస్తారు!! సత్యాయుగంలో మీదే పెత్తనము త్రేతాయుగంలో మీదే పై చేయి ద్వాపరయుగంలో కూడా మీదే పైచేయి మీ అణచివేత ను భరించిన వాళ్ళము ఈ కలియుగములో కూడా మీ దామినేటేనా! బీసీలు అధికారంలోకి రావాలంటే ఇంకా ఎన్ని యుగాలు వేచి చూడాలి బీసీల్లారా అగ్రకులాల అగ్రవర్ణాలకు బానిసలుగా ఉండకుండా మన హక్కులు మనము సాధించుకుందాము ఎస్సీ ఎస్టీ సోదరులతో కలిసి రాజ్యాధికారము అందరం పంచుకుందాము కేవలం 9 శాతం ఉన్న వారి ముందు ఇంకా ఎన్ని రోజులు చేతులు కట్టుకొని బ్రతుకుదాం వారు వేసే ఎంగిలి మెతుకులు తింటారు!! బీసీల అందరమూ దండు కట్టి నిలబడతాము కొట్లాడుదాము సూర్యుల వలె ఉ ద్యమిస్తాము. భగభగ మండే బీసీల హృదయాలనుండి వచ్చే అగ్ని జ్వాలలను మనలను బానిసలుగా చూసే వారిని భూస్థాపితం చేస్తాము. మన ఓటు మనకే మన సీటు మనకే రాజ్యాధికారము మనదే అంటూ ముందుకు పోదాము రాజ్యాన్ని వేలుకుందాము. పురోగమిస్తాము అభివృద్ధి సాధిస్తాము మన జాతికి బంగారు భవిష్యత్తును అందిస్తాము బీసీ ఎస్టీ ఎస్టీల అందరం కలిసి రాజ్యాధికారాన్ని పంచుకుందాము రాధి రాజ్యాన్ని సాధిస్తామని దృఢ సంకల్పంతో 90% ఉన్న ప్రజలను ఐక్యంగా ఉండి పాలకులను గడగడలాడిస్తాము. రాజ్యాన్ని సాధిస్తాము. తెలంగాణలోని 119 శాసనసభ స్థానాల్లో 60% పైగా బీసీల జనాభా ఉన్న నియోజకవర్గాలు 42

ఉండగా 50% పైగా ఉన్న బీసీ జనాభా కలిగిన నియోజకవర్గాల సంఖ్య 72 ఉన్నాయి బీసీల ఓట్లతో పాటు బీసీల నాయకత్వాన్ని సైతం గౌరవించాలి. అన్ని పార్టీలు బీసీలకు 72 సీట్లు ఇచ్చి కొత్త అధ్యయనాన్ని సృష్టించాలని డిమాండ్ చేస్తున్నాము. బీసీ మహిళలకు కూడా 72 సీట్లలో సగం సీట్లు ఇవ్వాలని అన్ని పార్టీలను కోరుతున్నాము ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు అన్ని పార్టీలను కలిసి వినతి పత్రాలు ఇచ్చినారు. మెజార్టీ ప్రజల అభ్యర్థనలు దృష్టిలో పెట్టుకుని అన్ని రాజకీయ పార్టీలు ఎక్కువ ఎమ్మెల్యే స్థానాలు బీసీలకు ఇవ్వాలి. లేదంటే సమరమే రాజకీయ మిత్రులారా ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరామ్, గొల్లపల్లి మండల అధ్యక్షుడు బంగడపు తిరుపతి, జిల్లా కార్యదర్శి కాళ్ల రాజయ్య, ఎల్లవేది పెద్ద గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

హనుమకొండ/ భీమదేవరపల్లి జులై 13 (ప్రజామంటలు): గ్రేటర్ వరంగల్ పరిధిలోని శ్రీనివాస రామనుజన్ కాన్సెప్ట్ స్కూల్ లో వారం రోజుల ముందుగానే చిన్నారులు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. అన్ని తరగతుల పిల్లలు తీరొక్క పూలు తీసుకువచ్చి పాఠశాల ఆవరణలో పేర్చి ఆడారు. పాఠశాల కరస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి ఎత్తయిన బతుకమ్మ ను పేర్చారు. విద్యార్థులందరు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులలో ఐక్యత భావం, స్నేహభావం ఆలోచన శక్తి సృజనాత్మకతను పెంపొందడానికి వారు తెచ్చిన రంగు రంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను కళలను కాపాడటానికి పిల్లలకు అలవాటు చేయడానికి బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. నేడు పాశ్చాత్య సంస్కృతిలో పిల్లలు కొట్టుకపోకుండా ప్రకృతిలోని రంగురంగుల పూలను తీసుకొచ్చి ప్రకృతిలో వారికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ సంప్రదాయ దుస్తులను ధరించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరెస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి మాట్లాడుతూ.... బతుకమ్మ విశిష్టతను తెలియజేసారు. విద్యార్థులు పేర్చిన బతుకమ్మను పిల్లలలో చిన్ననాటి నుంచే మన పండుగలపై అవగాహన కల్పించడానికి ఈ ప్రయత్నం అన్నారు. ఈ ఉత్సవాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు బతుకమ్మ ఆట ఆడి ఆకట్టుకున్నారు. నేడు శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

ఏబీవీపీ నగర కార్యదర్శిగా (రెండోసారి) మాడలేని సునీల్

కోరుట్ల అక్టోబర్ 13 (ప్రజామంటలు): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నూతన నగర కార్యవర్గాన్ని ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ రాపాక సాయికుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ పాల్గొని మాట్లాడడం జరిగింది వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని ఈ సమాజంలో అనేకమైన విద్యారంగ సమస్యలతో పాటుగా సామాజిక సమస్యల మీద అనేకమైన ఉ ద్యమాలు నిర్వహిస్తూ గత 73 సంవత్సరాలుగా ఏబీవీపీ దేశం కోసం సమాజం కోసం పనిచేస్తుందన్నారు. జాతీయ సిద్ధాంతం ముందుకు వెళ్లే విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని ఇటువంటి సంస్థలో విద్యార్థులందరూ చేరాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా నూతన నగర కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు మాడవేణి సునీల్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నగర కార్యదర్శగా రెండవసారి నాకు అవకాశం ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు అని విద్యారంగ సమస్యల మీద సమాజ సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ జాయింట్ సెక్రెటరీ మాసం వినయ్ , అభిమన్యు, మనోజ్, సాగర్, జోనల్ ఇంచార్జ్ ప్రణయ్ , హర్షవర్ధన్, సూర్య, రాఘవేంద్ర, మాడవేని పవన్, కిరణ్ , నాగేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైసింగ్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కోరుట్ల అక్టోబర్ 13 (ప్రజామంటలు): కోరుట్ల పట్టణంలోని రథలా పుంపు దగ్గర రైసింగ్ స్కూల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుడెల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో వృక్షాలకు ఉ న్న ప్రాధాన్యత తెలుపడానికి వివిధ రకాల పూలతో అలంకరించి వాటిలో కూడా దైవత్వాన్ని చూస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక రకాల పూలతో సుందరంగా బతుకమ్మను పేర్చి నృత్య, గీతాలతో లయబద్ధంగా ఆడుతూ అమ్మ వారి దీవెనలు కావాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కుడెల లిఖిత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు

ఎల్కతుర్తి అక్టోబర్ 13 (ప్రజామంటలు): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సూరారం గ్రామంలోని విజ్ఞాన్ విద్యాలయంలో తెలంగాణ సాంప్రదాయాలతో బతుకమ్మను రకరకాల పూలతో అలంకరించి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాలయం పాఠశాల యజమాన్యం నడిపెల్లి ప్రభాకర్ రావు, సుధీర్ రావు, గీతాశ్రీ రాధిక గ్రామ సర్పంచ్ సాంబమూర్తి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి మండల ప్రైవేట్ ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

భీమదేవరపల్లి అక్టోబర్ 13 (ప్రజామంటలు): రేపటి పౌరులకు బంగారు భవిష్యత్తు అందించే మహత్తరశక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ లో కేజేఆర్ గార్డెన్ లో జరిగిన గురుపూజోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో కలిసి పాటు పాల్గొన్నారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించేది ఉ పాధ్యాయుడైనని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండల ఉ త్తమ ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా లీడ్ ఎస్ఆర్కె నుండి పులుగు కవిత, ఈగ కృష్ణ, న్యూ మోడల్ స్కూల్ నుండి మార్పాటి అనురాధ, లక్కిరెడ్డి పద్మ, సిలోయం స్కూల్ నుండి కళ్యాణి, మమత, బాలాజీ స్కూల్ నుండి మమత, రజిత అవార్డులు అందుకున్నారు.

పసుపు బోర్డు ప్రకటన, రైతుల కృతజ్ఞత సభ

మెట్ పల్లి అక్టోబర్ 13 (ప్రజామంటలు): మెట్ పల్లి వెంకటరెడ్డి గార్డెన్లో పసుపు రైతుల కృతజ్ఞత సభ విజయవంతంగా జరిగింది. దీనిలో భాగంగా సభ అధ్యక్షులుగా మొరం పెల్లి సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథి తల్లోజు ఆచారి జాతీయ బీసీ కమిషనర్ సభ్యులు ఎంపీ అరవింద్, పల్లె గంగారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఇతర నాయకులు పాల్గొనగా ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జగిత్యాల జిల్లా పసుపు రైతులు అత్యధికంగా పాల్గొని పసుపు బోర్డు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కష్టపడి తెచ్చిన ఎంపీ అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ అరవింద్ మాట్లాడుతూ.... పసుపు రైతుల మహారాష్ట్ర తెలంగాణలో మన నిజామాబాద్ జగిత్యాల ప్రాంత రైతులు ఎక్కువగా లబ్ధి పొందుతారని ఇచ్చిన ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఎంతో పోరాటాలు చేసిన రైతులకు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. నిజాంబాద్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాల్లో బిజెపి జెండా ఎగురవేయాలని ప్రతి ఒక్కరూ కార్యకర్త సైనికులుగా ఉండి బిజెపి పార్టీని గెలిపించాలని కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడరు చెరుకు రైతు నా గురించి మాట్లాడుతూ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేలా కృషి చేస్తానని తప్పకుండా బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే తెర్పిస్తానని గత ఎమ్మెల్యే నాలుగు సార్లు గెలిచిన షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని గెలిచాడని మాట తప్పడని తిరపించకపోతే ఉరేసుకుంటా అన్నా ఎమ్మెల్యే ఏమంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో

జిల్లా అధ్యక్షులు మొరంపల్లి సత్యనారాయణ జాతీయ బీజీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, పల్లె గంగారెడ్డి, సురభి నవీన్, సంబారి ప్రభాకర్, జెఎన్ వెంకటి, బోగ శ్రావణి. శీలం వేణు, సూర్యనారాయణ మల్లికార్జున్ రెడ్డి దినేష్ ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, అల్లూరి శ్రీనివాస్, గాది భూమన్న, గుంటుక సదాశివ్, డాక్టర్ రఘు, రమేష్, బొడ్ల రాజశేఖర్, దాసరి నవీన్, దొనికెళ్ల సుంకేతి, విజయ్, కుడుకల రఘు, కలిగుట శ్రీకాంత్, అనిల్, నరేష్, గౌతమ్, ఆనంద్, క్రాంతి, విజయ్, మరీ పోచయ్య, రాజ్ పాల్ రెడ్డి, విజయ్, సుంకేట సుదవేని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ వేడుకలకు ఆహ్వానం

జమ్మికుంట అక్టోబర్ 13 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో శిశు మందిర్ కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ ఉత్సవాలు ఈనెల 18వ తేదీ గురువారం రోజున నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు శీలం శ్రీనివాస్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు అనేక ఒడిదుడుకులు ఓర్చుకొని జమ్మికుంట చరిత్రలో అగ్రగామిగా నిలిచిన సంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్ అని అలాంటి సంస్థ స్వర్ణజయంతి భవనాన్ని నిర్మించుకొని సంబరాలు చేసుకునే తరుణంలో విద్యా అభిమానులు పూర్వ విద్యార్థులు పూర్వ ఆచార్యులు పూర్వ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో

సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, ఆవాసం ప్రధాన ఆచార్యులు పోల్సాని సుధాకర్ రావు, కమిటీ సభ్యులు గుండా తిరుప తయ్య, బాదం రమేష్, రావి కంటి నీల కంఠం, దాసరి రవీందర్, కేతపల్లి మాధవ రెడ్డి, సుందిరి సారంగపాణి, బుర్ర శివయ్య, కురుమిళ్ళ అశోక్, పూర్వ విద్యార్థులు ప్రసాద్ రెడ్డి, గుండ రాఘవేందర్, ప్రధానాచార్యులు సుదర్శన్, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర ప్లే స్కూల్ లో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలు

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజామంటలు): పట్టణంలో సిద్ధార్థ విద్యా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నుండి విద్యార్థులు, బతుకమ్మలతో ర్యాలీగా స్థానిక చింతకుంట తటాకం వరకు వెళ్లి బతుకమ్మలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూలను పూజించే ఒక పండుగను బతుకమ్మని ఇలాంటి తెలంగాణ సాంప్రదాయాన్ని పెంపొందించే కార్యక్రమాలు ఎల్లవేళలా చేస్తుంటామని పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల డైరెక్టర్స్ బి. శ్రీధర్ రావు, బి. హరిచరణ్ రావు, బి. రజిత, బి. అజిత, జే. మౌనిక, కె. కిషన్, జే. రాజు లతోపాటు మరియు ఉపాధ్యాయులు పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (13-10)_times of varha main (13-2).qxd 10/14/2023 4:48 AM Page 5

పసి పిల్లల ప్రాణానికి ముప్పు ఉంది

నేరస్తున్ని ఉరితీయాలి : నక్క విజయ్ కుమార్

గొల్లపల్లి అక్టోబర్ 13 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలం తిర్మలాపురం గ్రామానికి చెందిన ముత్తయ్య అదే గ్రామానికి చెందిన ముగ్గురి మైనరు బాలికలను లైంగికంగా వేధించాడని తెలుసుకొని ఆ గ్రామంలో ఉన్న ముగ్గురి ఇండ్లను సందర్శించి వారికి జరిగిన అన్యాయాన్ని వారి ద్వారానే తెలుసుకొని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో ఫోన్లో మాట్లాడించి నిందితుడికి కఠినమైన శిక్ష పడేలా చేస్తానని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నక్క విజయ్ కుమార్ మాట్లాడుతూ.... సభ్య సమాజం తలదించుకునేలా ముత్తయ్య చర్యలు ఉన్నాయని ఎట్టి పరిస్థితిలో ముత్తయ్యను బయటకు రాకుండా చేయాలని సంబంధిత ఎస్సై తో మాట్లాడాలని అన్నారు. ఆయన జైలు శిక్ష అనుభవించి ఒకవేళ తిరిగి వస్తే వారిపై పగ పెంచుకొని ఎంతటి ఘోరానికైనా పాల్పడతాడని వాపోయారు. గ్రామంలో ప్రజల సమాచారం మేరకు ఆయనకు ధన బలం అధికార బలం ఉండడం బట్టే ఇలాంటి చర్యలకు గతంలో కూడా పాల్పడ్డాడని అతని వెనుక ఎంత పెద్ద నాయకుడు ఉన్నా నిందితుడిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా చిన్న పిల్లల జీవితాలతో ఆడుకున్న వాడికి వాడి శిక్షణ చూసి ఇంకెవరు కూడా ఇలాంటి చర్యలు చేయడానికి సాహసం చేయకూడదని హితవు పలికారు. పోలీసులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ బాధితుల పక్షమున ఉండి నేరస్తునికి శిక్ష పడేంత వరకు పోరాడుతుందని అన్నారు. నేరం జరిగి సుమారు వారం రోజులు గడుస్తున్న నాయకులచే మంతనాలు జరుపుతూ మీ పరువే పోతుందని బెదిరిస్తూ మభ్యపెట్టడుతున్నారని అన్నారు. మంచేదో చెడేదో తెలియని పసి పిల్లలపై వృద్ధుడు చేసిన చర్యల వలన పిల్లలు పెరిగి పెద్దవారయ్యవంతవరకు వారి మానసిక పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. మగ జాతిని చూస్తేనే అసహ్యించుకునే పరిస్థితికి వాళ్లు వెలుతారు. కనుక సమాజం మరింత పాడవుతుందని అలాంటి వాడిని ఆ పిల్లలు ఎప్పుడూ కూడా వారికి ఎదురు పడే పరిస్థితి కల్పించాలని అంటే తప్పకుండా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల అధ్యక్షులు కళ్లేపల్లి తిరుపతి, ఉప అధ్యక్షులు సామల శ్రీకాంత్, దేవేందర్, ఆత్మకూరు గ్రామ అధ్యక్షులు శేఖర్, బివిఎఫ్ స్వామి, తిరుపతి, మానాల శేఖర్, సోషల్ మీడియా అంజి తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన జన గణన చేయాలి

జనగామ అక్టోబర్ 13 (ప్రజామంటలు): బీసీ కులగణన జన గణన చేయాలని బీసీ జనాభా ప్రాతిపదికగా ప్రతి రాజకీయ పార్టీ అసెంబ్లీ పార్లమెంటు స్థానాలు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ జిల్లా కేంద్రంలో జనార్ధన్ మాట్లాడుతూ దేశంలో బీహార్ ముఖ్యమంత్రి బీసీ జనాభా లెక్కలు తీసి మనదేశంలో ఆదర్శంగా నిలిచిందని,మిగతా రాష్ట్రాలలో కూడా బీసీ కులగణన జనగణన చేయాలని బీసీ హక్కుల సాధన సమితి ప్రభుత్వలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పార్లమెంటులో చేసిన మహిళ రిజర్వేషన్ కూడా బీసీ ఎస్సీ ఎస్టీలకు వాటా తేల్చాలన్నారు.

కెసిఆర్ సభకు తరలి రావాలని పట్టణంలో విస్తృత పర్యటనలు

చేస్తున్న బిఆర్ఎస్ మహిళా నాయకురాలు పల్లవి

జనగామ అక్టోబర్ 13 (ప్రజామంటలు): ఈనెల 16న జరిగే భారీ బహిరంగ సభకు తరలి రావాలని జనగామ జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో బిఆర్ఎస్ జనగామ పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి సోమిరెడ్డి విస్తృతంగా శుక్రవారం పర్యటించారు. కెసిఆర్ పాలన ప్రగతి పథంలో ముందున్నదని, అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించిన ఘనత కేసిఆర్ దే అన్నారు. ప్రతిభారీ ఎత్తున మహిళ లోకం కదలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. 21వ వార్డు కౌన్సిలర్ కార్య శ్రీనివాస్ ,మంగ రామకృష్ణ పలు వార్డులలోకి వెళ్లి మహిళలను సభ సన్నాహ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ లక్ష్మీ, వసంత, స్వప్న పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ బహుజన తెలంగాణ మహిళా ఉద్యమ పండుగ

పాలకుర్తి అక్టోబర్ 13 (ప్రజామంటలు): ఈ యేడాది బహుజన బతుకమ్మ మద్యపానం వ్యతిరేకంగా పూలు చేస్తున్న కవాతుగా ప్రకృతి కూడ పెరిగిన మద్యం వినియోగాన్ని తట్టుకోలేక పోతున్నదనే విషయాన్ని బహుజన బతుకమ్మ సమాజంలో తీసుకొని వస్తున్నదని హైకోర్టు న్యాయవాది,సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ కోరారు. పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో శుక్రవారం ఆయన గ్రామంలోని మహిళలు, యువతతో కలసి బహుజన బతుకమ్మ గోడ పత్రికను విడుదల చేసారు. ఈ నెల 19 న సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు బమ్మెర గ్రామంలో అరుణో దయ విమలక్క సారద్యంలో జరిగే బహుజన బతుకమ్మ పండగ బతుకమ్మ ఆట, పాట, మాట కార్యక్రమం లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బమ్మెర గ్రామం మన తెలంగాణలో అతి పెద్ద సాహిత్య చరిత్ర కలిగిన ప్రదేశం అని, ఇక్కడ బహుజన బతుకమ్మ అడటం ఒక అదృష్టంగా భావించి రాష్ట్ర వ్యాప్తంగా సాహిత్య అభిమానులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాదిక్ అలీ కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ శర్మ, బొబ్బల శ్రీనివాస్, సోమ సత్యం, భుజేందర్, గ్రామ మహిళా సంఘము సభ్యులు పాల్గొన్నారు.

గాజాపై ఇజ్రాయిల్ సైన్యం గ్రౌండ్ ఆపరేషన్స్ నిర్వహిస్తే భారీగా ప్రాణనష్టమే

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆందోళన

గాజా,అక్టోబర్13: ఇజ్రాయిల్-హమాస్ యుద్ధంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ సైన్యం గాజాపై గ్రౌండ్ ఆపరేషన్స్ నిర్వహిస్తే భారీగా ప్రాణనష్టం జరుగుతుందని ఆయన శుక్రవారం అన్నారు. నివాస ప్రాంతాల్లో భారీ యంత్రాలను ఉపయోగించడం సంక్లిష్ట విషయమని, ఇది తీవ్రపరిణామాలకు దారి తీస్తుందని అన్నారు. ముఖ్యంగా పౌరుల ప్రాణనష్టం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని చెప్పారు. శనివారం ఇజ్రాయిల్ పై హమాస్ ఉగ్రవాదులు భారీ దాడి చేశారు. ఈ దాడిలో 1200 మందికి పైగా ఇజ్రాయిలీలు మరణించారు. అప్పటి నుంచి ఇజ్రాయిల్ గాజా స్ట్రిప్ పై విరుచుకుపడుతోంది. వైమానిక దాడుల్లో హమాస్ స్థావరాలను ధ్వంసం చేస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పటికే గాజా ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టిన ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్), ఆ ప్రాంతానికి నీరు, విద్యుత్, ఇంధనాన్ని కట్ చేశాయి.

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడుగా నీల గట్టయ్యను తొలగింపు

జనగామ అక్టోబర్ 13 (ప్రజామంటలు): జనగామ జిల్లా ముదిరాజ్ సంఘం అత్యవసర సమావేశం శుక్రవారం ఎర్పాటు చేసి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడుగా నీల గట్టయ్యను తొలగించారు. ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల కుమార్ అధ్యక్షతన జనగామ జిల్లా ముదిరాజ్ మహాసభకు చెందిన మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యుల సమక్షంలో నామినేటెడ్ గా జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా ఎన్నికైన నీల గట్టయ్య ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గం ఎన్నిక చెల్లదని అతన్ని జిల్లా అధ్యక్ష పదవి నుంచి తప్పించడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ముదిరాజ్ సంఘాన్ని వాడుకొని, జనగామ జిల్లా మస్తు శాఖ సొసైటీ ఎన్నికల్లో కూడా జోక్యం చేసుకొని క్యాంపు రాజకీయాలు నిర్వహించి ఓటర్లను ప్రలోభ పెట్టి జిల్లా ప్రమోటర్ గా తన కుటుంబానికి చెందిన వ్యక్తిని నిలబెట్టి జిల్లా ముదిరాజ్ సంఘాన్ని విచ్ఛినం చేసే దిశగా చర్యలు చేస్తున్నారని, సంఘానికి మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. గత 7 సంవత్సరాల నుంచి జనగామ అధ్యక్షుడినని చెప్పుకుంటూ తిరుగుతూ ముదిరాజులకు ఎలాంటి న్యాయం చేకూర్చకుండా జిల్లా కేంద్రంలో గాని మండల కేంద్రంలో గాని ఏ ఒక్క చిన్న సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయకపోయారని, ఇతర కులాల వారు కులాన్ని కించపరిచే విధంగా దూషణకు దిగినప్పుడు దాని గురించి స్పందించలేదని, ముదిరాజుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం జనగామ జిల్లాలో ఉన్నట ముదిరాజు కులానికి చెందినవారు కాదు అన్నట్టుగా వ్యవహరించడం, ఒక పార్టీకి కొమ్ము కాస్తూ తను వ్యవహరించడం జిల్లా ముదిరాజ్ బంధువులను అందరినీ మనోవేదనకు గురి చేస్తున్నదని తెలిపారు. జిల్లా అధ్యక్ష పదవి నుండి తొలగించడం కొరకు ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది రాబోయే డిసెంబర్ నెలలో జరిగే తెలంగాణ ఎన్నికల్లో ముదిరాజులకు ఏ పార్టీ టికెట్ ఇచ్చినా వారిని గెలుపు కొరకు ఐకమత్యంగా పనిచేసి చట్టసభల్లోకి పంపే విధంగా కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీర్తి వీరేందర్, ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా కార్యదర్శి కట్ట సదానందం, పెండ్యాల శ్రీనివాస్, జనగామ జిల్లా యువత ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, పట్టణ అధ్యక్షుడు కాయితాల అజయ్ కుమార్, స్టేషన్ ఘన్‌పూర్ ఎంపీటీసి మునిగేల రాజు, కొడవట్కూరు ఎంపీటీసీ నీల రమేష్, లింగాల గణపురం అధ్యక్షులు రంపే కుమారస్వామి, మండల అధ్యక్షులు నీల లింగం, గౌరవ అధ్యక్షులు గొడుగు ఐలయ్య, మునిగే వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, నరసింహులు, కుమార్, రమేష్, ఉమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, సమ్మయ్య, ఉప్పలయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

మక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

జువ్వాడి కృష్ణారావు డిమాండ్

కోరుట్ల అక్టోబర్ 13 (ప్రజామంటలు): కోరుట్ల నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఈరోజు కోరుట్ల పట్టణంలోని స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పంట చేతికొచ్చే సమయం కు ఏర్పాటుచేయకుండ రైతులు తమ పంటను అప్పుల బాధతో మధ్య దళారులకు అమ్ముకున్న తర్వాత అప్పుడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వస్తున్నదని ఇది చాలా దురదృష్టకరమైన విషయం అని అన్నారు స్థానిక ఎమ్మెల్యే ఇప్పటి వరకు సమస్య ను ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకొని వెళ్లకుండా మొద్దు నిద్ర పోతున్నాడని అన్నారు తన కొడుక్కి టికెట్ ఇప్పించు కోవడం లో ఉన్న శ్రద్ద రైతులసమస్య ల పరిస్కారం లో లేదని టికెట్ కోసం ప్రగతి భవన్ చుట్టూ తిరుగు తాడు కానీ ఏ ఒక్కరోజు కూడా ప్రజలసమస్య ల పరిష్కారం కోసం నియోజకవర్గం అభివృద్ధి కోసం వెళ్ళలేదు అని అన్నారుమొక్కజొన్న పంట రైతులచేతికి రావడం ప్రారంభం అయ్యింది అని కాబట్టి వెంటనే మొక్క జొన్న కొనుగోలు కేంద్రలను వెంటనే ఏర్పాటు చేయాలి అని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజు, కోరుట్ల మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, కోరుట్ల కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు యం ఏ నయీం, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నరసయ్య , కోరుట్ల కాంగ్రెస్ పట్టణ సెక్రెటరీ భజ్జన, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీ రాముల అమెరెందర్, కోరుట్ల యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యం.డి. రిజ్వాన్ పాషా, కోరుట్ల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యం.డి. బారి, యం.డి. సలీం, యం డి ఇమ్రాన్, తుమ్మనపల్లి శ్రీనివాస్, జక్కుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బైరి రాంబాబు

భీమదేవరపల్లి అక్టోబర్ 13 (ప్రజామంటలు): మండలంలోని ముల్కనూర్ గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా నిర్వహించ బడుతున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా బైరి రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు గుండేటి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సకినాల రమేష్, ఉపాధ్యక్షులుగా పిల్లల శ్రీధర్, కోశాధికారిగా గనవేని విజయ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, ప్రశాంతమైన వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు కమిటీ తరపున చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 10 సంవత్సరాలుగా దిగ్విజయంగా కొనసాగుతున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిల్లల రమేష్, బైరి సదానందం, పోతుగంటి రాకేష్, గుడికందుల కిషోర్, దూలం జగన్,పెట్టం యుగంధర్, గుడికందుల శ్రీకాంత్, ఉడుత శ్రీనాథ్, బసవరాజు రమేష్ తదితరులు ఉన్నారు.

సిపిఐ చేసిన ప్రజా పోరాటాల ఫలితంగానే గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టుల సాధన

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్ అక్టోబర్ 13 (ప్రజామంటలు): కెసిఆర్ ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చినప్పటికి గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టుల నిర్మాణం బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం మూలంగానే పూర్తి కాకుండానే నిలిచిందని శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.... హుస్నాబాద్ మెట్ట ప్రాంతంలో గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ అనాడు చేసిన ప్రజా పోరాటాల ఫలితంగానే గౌరవెల్లి గండిపెల్లి ప్రాజెక్టులను సాధించిందని చాడ వెంకటరెడ్డి గుర్తు చేసారు. బిజెపి దేశంలో మతాన్ని పెంచి పోషిస్తూ ప్రజలను మోసగిస్తుంది అని శాసనసభ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ లను ఓడించండమే ధ్యేయంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలను చాడ వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్, జాగీర్ సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు కొయడ సృజన్ కుమార్, అక్కన్నపెట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సి-విజిల్, ఐటి కమ్యూనికేషన్స్ సిబ్బందికి శిక్షణ తరగ

జనగామ అక్టోబర్ 13 (ప్రజామంటలు): జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సి విజిల్, ఐటి కమ్యూనికేషన్స్ సిబ్బందికి శిక్షణ తరగతులు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ట్రేట్కనర్స్ చే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ఎలాంటి ఫిర్యాదులైన చేయవచ్చని తెలిపారు, వెంటనే జిల్లా ఎన్నికల అధికారి, ఫ్లైయింగ్ స్క్వాడ్ స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు, అందుకు కావలసిన సాంకేతిక నైపుణ్యం పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మీడియా మానిటరింగ్ సెల్లులో 24 /7 సిబ్బంది మూడు దఫాలుగా లోకల్ కేబుల్ చానల్స్, జిల్లా దినపత్రికలు పరిశీలించడం జరుగుతుందని అందుకు కావాల్సిన శిక్షణ సంబంధిత సిబ్బందికి ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సెక్షన్ల వారీగా నిర్వహిస్తున్న వివరాలను ఆయన స్వయంగా పరిశీలించారు ఎన్నికలకు సంబంధించి పనులు పారదర్శకంగా వేగంగా వెంటనే పూర్తి చేయాలని అన్ని విధాలుగా సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ శిక్షణ తరగతులలో ఐటి, కమ్యూనికేషన్, ఫ్లయింగ్ స్క్వాడ్, మీడియా రిలేటెడ్ సిబ్బంది, సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, ఎన్నికల విభాగం తాహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (పిజిపిఏ) రాష్ట్ర అధ్యక్షుడు

ప్రభుకు ఘన సన్మానం

జమ్మికుంట అక్టోబర్ 13 (ప్రజామంటలు): ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని టీజీపీఏ రాష్ట్ర నూతన కమిటీ అధ్యక్షుడు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభుకు రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని జమ్మికుంట పట్టణ మోటార్ వైండింగ్ అధ్యక్షులు గుత్తి ప్రతాప్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలు చేస్తూ గురుకులాలలో చదివే నిరుపేద బిడ్డలను నాణ్యమైన విద్య మౌలిక సదుపాయాలపై నిరంతరం పనిచేస్తూ పేద ప్రజల మనలను పొందారని అభివర్ణించారు. భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ గురుకులాలలో చదువుకునే పిల్లలకు మెరుగైన విద్య భోజనం ఆరోగ్యం పై దృష్టి పెడుతు, బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అదేవిధంగా జమ్మికుంట మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బలబత్తుల వీరస్వామి (సిటీ ఆర్ట్స్) మాట్లాడుతూ ప్రముఖ చిత్రకారునిగా ప్రభుకు టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవడం తెలంగాణలో తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారు భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పో రెడ్డి కోమల్ రెడ్డి, వర్మ వర్మ ని ప్రభాకర్, జింకిరి అశోక్, లక్ష్మణ్, క్రాంతి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (13-10)_times of varha main (13-2).qxd 10/14/2023 4:48 AM Page 6

ఎన్ఎస్వి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని బతుకమ్మ పాట సిడి ఆవిష్కరణ

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజామంటలు): స్థానిక ఎన్ఎస్వి మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న పులవేణి సంధ్య రాసి గానం చేసిన బతుకమ్మ పాట సిడి శుక్రవారం ఎన్ ఎస్ వి మరియు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత యాద రామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిని ఉట్టిపడేలా తన పాట రూపంలో పాడిన పొలమేని సంధ్యకు మంచి భవిష్యత్తు ఉండాలని అదే విధంగా ఈ బతుకమ్మ పాటకు రచయితగా మహిపాల్ ఏములవాడ బానిని సమకూర్చి సంగీతం అందించడం జరిగింది ఇట్టి బతుకమ్మ సిడి ఆవిష్కరణ కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎన్ఎస్వి కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపు మునీందర్ రెడ్డి, ఎన్ఎస్వి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే. మల్లికార్జున్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఒక్కసారి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

ఎంఎల్సీ కౌశిక్ రెడ్డి

జమ్మికుంట అక్టోబర్ 13 (ప్రజామంటలు): హుజురాబాద్ నియోజకవర్గం లో వీణవంక మండలంలో రెడ్డిపల్లి శ్రీరాములపేట కొండపాక పోతిరెడ్డిపల్లి మరియు హిమ్మత్ నగర్ గ్రామాలలో ముఖ్య బి ఆర్ ఎస్ పార్టీ సైనికుల సమావేశంలో పాల్గొని వారికి భరోసా కల్పిస్తూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో అందరం కష్టపడి పనిచేసి బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించి అందరం ఐక్యంగా పనిచేసే సీఎం కేసీఆర్ గారికి కానుకగా ఇద్దామని అందరం జాగ్రత్తగా ఎన్నికల్లో కష్టపడాలని కోరిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మరియు హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పరిపాటి రవీందర్ రెడ్డి, వీణవంక మండల ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల సాధవ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, రెడ్డిపల్లి సర్పంచ్ నరసయ్య, ఎంపీటీసీ భూమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంపత్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గ్రామ అధ్యక్షుడు రాజ య్య గారు శ్రీరాముల పేట మాజీ సర్పంచ్ బొబ్బల సమ్మిరెడ్డి గారు,గ్రామ అధ్యక్షుడు తిరు పతి గౌడ్, కొండ పాక సర్పంచ్ ఆవాల గిరి బాబు, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, గ్రామ అధ్యక్షుడు భూమయ్య, సుధా కర్, పోతి రెడ్డిపేట గ్రామ సర్పంచ్ సతీష్, గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్, శ్రీనివాస్, హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ రాధ, ఎంపిటిసి నల్ల మమత తిరు పతి రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ గెల్లు రమేష్, మేక సమ్మయ్య, భాస్కర్ ఇతరులు పాల్గొన్నారు.

'పసుపు కొమ్ము' పై ఎంపి ధర్మపురి అర్వింద్ చిత్రం

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజామంటలు): శుక్రవారం పసుపు రైతుల కృతజ్ఞత సభలో జగిత్యాల పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు గిన్నీస్-బుక్ రికార్డ్ హోల్డర్ గుర్రం దయాకర్ పసుపు బోర్డ్ సాధించిన సందర్భంగా, పసుపు కొమ్మ పై నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి చిత్రాన్ని రూపొందించి (చిత్రీకరించి) బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి చేతుల మీదుగా బహూకరించడం జరిగింది.

15 న జరిగే ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ అక్టోబర్ 13 (ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 15న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఇప్పటికే హెలిప్యాడ్ నిర్మాణం పూర్తయింది సభాస్థలి వేదిక పనులను ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం సీఎం కేసీఆర్ గారికి లక్ష్మీ నియోజకవర్గం అని గతంలో 2014, 2018 రెండుసార్లు హుస్నాబాద్ నుండి కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని బహిరంగ సభ ద్వారా ప్రారంభించారని గుర్తు చేశారు. మూడోసారి హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభంజనం సృష్టించబోతుందని అలాగే హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ప్రజలందరి అందరి ఆశీర్వాదంతో మళ్లీ నేను గెలవబోతున్నానని ధీమాను వ్యక్తం చేశారు.

జగిత్యాల జిల్లాలో ఈనెల 18న పర్యటించనున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ. కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకొని అనంతరం జగిత్యాలలో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్న రాహుల్, ప్రియాంక గాంధీ లు. కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద రోడ్ ను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సుశాంక్ మిశ్రా.

జనగామలో కలకలం సృష్టిస్తున్న

పొన్నాల లక్ష్మయ్య రాజీనామా

జనగామ అక్టోబర్ 13 (ప్రజామంటలు): జనగామ జిల్లాలో తెలంగాణ తొలి టిపిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ రాజీనామా లేఖ పంపడం చర్చంశమైంది. ఏఐసీసీ అధ్యక్షుడి పొన్నాల రాసిన లేఖ ఆయన మాటల్లో

శ్రీ మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షులకు నమస్కారం

తేది: 13-10-2023 అత్యంత బాధాతప్త హృదయంతో మీకు ఈ లేఖ రాస్తున్నాను. అమెరికాలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలో కీలకమైన ఇంజనీర్ గా పనిచేస్తూ అప్పటి జాతీయ నాయకులు పీవీ నరసింహారావు పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన నేను కాంగ్రెస్ పార్టీని క్రియాశీల కార్యకర్తగా చేరాను. సుమారు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల కార్యకర్త నుంచి తెలంగాణ రాష్ట్ర తొలి పిసిసి అధ్యక్షులవరకు అనేకమైన కీలక పదవులను నిర్వహించాను. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సుమారు 12 సంవత్సరాల పాటు మంత్రిగా తెలంగాణ తొలి పీసీసీ అధ్యక్షుడిగా పని చేయ డం కాంగ్రెస్ పార్టీలోనాకు అత్యంత ఆనందమైన రాజకీయ జీవితంలో చెప్పుకున్నాను.. కానీ ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు నన్ను తీవ్రంగా కలిసివేస్తున్నాయి. 2015లో నన్ను పిసిసి అధ్యక్ష పదవి నుండి అకారణంగా తొలగించిన తర్వాత ఇప్పటి వరకు దాదాపు తొమ్మిది ఏళ్లు ఏలాంటి పదవి ఇవ్వకున్న అనేక మాధ్యమాల ద్వారా నా గళం విప్పాను. 2014 లో దేశవ్యాప్తంగా పార్టీ ఓటమిపాలైంది అయిన తెలంగాణ ఓటమికి నేను కారణమని నన్ను బలి చేశారు. అదే 2018 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధిచెందకున్న కూడా ఆనాటి నాయకత్వం పై చర్యలు తీస్కోకపోగా అదనంగా పదవులు ఇచ్చా రు. నేను పార్టీ సిద్ధాంతాల ప్రచారం. బడుగు బలహీన వర్గాలు అంశాలను ఎత్తిచూపడం, పార్టీబలోపేతానికి నా వంతుగా అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నాను. ఎంతమంది ఎన్ని రకాలుగా నాపై మాట్లాడిన నేను పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశాను. కానీ గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ పార్టీ మూలసిద్ధాంతానికి పూర్తి భిన్నంగా వ్యక్తి స్వామ్యం రాజ్యమేలుతూ కాంగ్రెస్ పార్టీ భూమిపుత్రులుగా ఉన్న మాలాంటి వారిని అవమాన పరుస్తూ కొత్తగా వచ్చిన వారికి పెద్ద పీట వే స్తూ అసలు సిసలైన సగటు కాంగ్రెస్ వాది నేడు పార్టీలో పరాయివాడిగా మారిపోయి ఉనికి కోల్పోయే పరిస్థితి దాపురించింది. నేను గత రెండు సంవత్సరాలుగా పార్టీలో జరుగుతున్న పరిణామాల మీద పిసిసి అధ్యక్షుడితోమాట్లాడడానికి అనేక పర్యాయాలు అపా యింట్మెంట్ కోరడం జరిగింది. కానీ అపాయింట్మెంట్ ఇవ్వకపోగా బయట ఎక్కడైనా కలిసిన కనీసం నమస్కారం పెడితే మాట్లాడకుం డా చూడకుండాఅవమానించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఫోన్ లో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే కనీసం ఒక్కసారి కూడా బదులు ఇచ్చిన సందర్భం లేదు. ప్రధానంగా నా వ్యక్తి గత అంశాలు పక్క న పెడితే కాంగ్రెస్ మూల సిద్ధాంతమైన సామాజిక న్యాయంఇప్పుడు పాతరేయబడింది. సమాజంలో 50 శాతం పైగా ఉన్న బిసిల పట్ల ఇ క్కడ అత్యంతఅవమానకరంగా వ్యవహరిస్తున్నారు. జనాభా ప్రకారం సీట్లు కావాలని ఆగిడితే కనీసం చర్చించిన సందర్భాలు లేవు. బీసీల కు సీట్లను ఎగ్గొట్టడానికి దొంగ సర్వేలు చేస్తూ సీట్లను ఎగ్గొట్టి మీరుఓడిపోయే అభ్యర్థులు అన్నట్టు చిత్రీకరిస్తున్నారు. పార్టీ లో లేని వ్యక్తు లు గెలుస్తారు అంటూ వారికిటికెట్స్ కేటాయిస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో అనేక అవకతవకలు జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆ ఆరోపణలకు బలం చేకూస్తున్నది. నాలాంటి ఒక సీనియర్నాయకుడు పార్టీ అంశాలు చర్చించాలంటే నెలల తరబడి అపాంటిమెంట్ కోసం వేచిచూడడం ఒక దుర దృష్టకర పరిణామం. నేను ఢిల్లీకి వచ్చి 10 రోజులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ గారిని కలుద్దాం అంటే కనీసం ఒక్క నిమిషం సమయం ఇవ్వలేదు బీసీలకు ప్రాధాన్యతఇవ్వాలని సీట్లు కేటాయించాలని కోరేందుకు ఢిల్లీకి బీసీ టీమ్ నాయకులు 50 మంది వెళితేఏఐసీసీ నాయకులు కలవడానికి కూడా సమయం ఇవ్వకపోవడం చాలా అవమానకరం. తెలంగాణ అంటే ఆత్మ గౌరవానికి ప్రతీక. ఇక్కడ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి అగ్ర నాయకుల చుట్టూ బీసీ తిరిగితే పార్టీ పరువు పోతుంది. నేను 2001 లో తెలంగాణ కోసం 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సంతకాలు చేసి పంపిన వారిలో మొదటి సంతకం పెట్టిన వాణ్ణి. తెలంగాణ కోసం నేను మొదటి నుంచి నావంతు చిత్తశుద్ధితో పనిచేసాను. రాష్ట్రంలో 12 ఏళ్ళు మంత్రిగా అనేక శాఖలను నిర్వహించి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసాను. పార్టీలో అనేక పదవులను అత్యంత నిబద్ధతగా, క్రియాశీలకంగా, పార్టీ కోసం అంకితభావంతో 40 ఏళ్లుగా పని చేసిన నాకే ఇంత అవమానం జ రిగితే పార్టీ లో సగటు బీసీ నేతపరిస్థితి ఊహిస్తేనే భయం అవుతుంది. ఎవరో డబ్బులు ఇచ్చారని బీసీ నాయకులు పనికిరారు. వాళ్ళు ఓడిపోయే వాళ్ళు అంటూ టికెట్లు ఇవ్వకుండా పార్టీలో కొత్తగా వచ్చిన వా రికి, డబ్బులు, భూములు, విల్లాలు, బంగారం ఇచ్చిన వారికిటికెట్లు ఇస్తూ పార్టీ ని ఒక వ్యాపార సంస్థగా మార్చేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెపుతూ పార్టీ ని అమ్మకానికి పెట్టి ఒక ఒక వ్యాపార వస్తువుగా మార్చి వేశారు. కాంగ్రెస్పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే వాళ్ళు పార్టీకి బజార్లో గొడ్లను అమ్మినట్టు పార్టీ టికెట్లను అమ్మకుంటున్నారు. పార్టీ లో జరుగుతున్న ఈ వ్యాపార రాజకీయాలతో తెలంగాణ సమాజంలో పార్టీ పరువు మట్టిలో కలిసిపోతుంది. ఒకవైపు అధికార బి. ఆర్ఎస్ పార్టీలో చిన్న చిన్న బీసీ కూలలను కూడా గుర్తించివారికి ఎంపీ, ఎమ్మెన్సీ, కార్పోరేషన్ పదవులు పార్టీ పదవులు ఇస్తుంటే మన దగ్గర పార్టీ లో పీసీసీ అధ్యక్ష పదవులు నిర్వహించిన వారికి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీలు, వర్కింగ్ ప్రెసిడెంట్లకు కూడా కనీసం మాట్లాడేందుకు అగ్ర నాయకులు కలవకపోవడం తెలంగాణ సమాజంలో కాంగ్రేసీసీ నాయకుల పట్ల చాలా చిన్న చూపుగా మారింది. పార్టీ లో గొప్ప గొప్ప సిద్ధాంతాలు రాసుకుంటాం ఉదయపూర్ డిక్లరేషన్, రాయపూర్ ప్రకటనలు ఎన్నో నిబంధనలు పెట్టారు. సీనియర్ లను గౌరవిస్తాం అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకుంటాం అన్నారు. కొత్తగా వచ్చిన వారు 5 ఏళ్ళు పార్టీలో పని చేస్తేనే పదవులుఅన్నారు. ఒకే కుటుంబంలో ఒక్కరికే టికెట్ అన్నారు. డిజిటల్ మెంబర్షిప్ చేసిన వారికి, పార్టీ కోసంపని చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కానీ నేడు పార్టీ లో జాయిన్ కాకమాందే టికెట్లను అమ్మకుంటున్నారు. ఎవరో వ్యూహకర్త చెప్పిందే ఫైనల్ అంటూ, సర్వేలలో మీ పేరు లేదు అంటూఒక అనామకుడు చెప్పింది వింటూ పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారు. ఇలాంటి దారుణమైన పరిస్థితి లోపార్టీలో అవమానాలు భరిస్తూ మనుగడ సాదించలేమన్న ఆవేదనతో నేను పార్టీతో నాకు ఉన్న అనుబంధాన్ని తెంచుకోవాలని అను కుంటున్నాను, ఇంతాకాలం పార్టీలో నాకు పదవులు ఇచ్చిఆదరించిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు..

మీ పొన్నాల లక్ష్మయ్య....

అంటూ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయింది. బి.ఆర్.ఎస్ లో చేరుతారని, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి ఎంపిగా పోటీ చేస్తారని ప్రసార మాధ్యమాల్లో జోరుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అలాంటిదేమి లేదని ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని సన్నిహిత వర్గాల నుండి సమాచారం అందుతుంది. పొన్నాల లక్ష్మయ్య భవితవ్యం ఎలా ఉండబోతుందోనని పలువురు ఆసక్తి చర్చించుకుంటున్నారు.

గడప, గడప కు ఆరు గ్యారెంటీ స్కీములు అందిస్తాం

సీనియర్ కాంగ్రెస్ నేత దీపక్ జాన్

సికింద్రాబాద్ అక్టోబర్ 13 (ప్రజామంటలు): కాంగ్రెస్ మేనిఫెస్టో లో రూపొందించిన ఆరు గ్యారెంటీ స్కీములను ఇంటింటికి చేర్చి తీరుతామని సికింద్రాబాద్ సీనియర్ కాంగ్రెస్ నేత, ఏఐసీసీ డేటా, టెక్నాలజీ నేషనల్ కో ఆర్డి నేటర్ దీపక్ జాన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ చింత బావిలో ఇంటింటికి ఆరు గ్యారెంటీ స్కీముల కార్డులను పం పిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వాస్తవానికి చేసేందేమి లేదని, సర్కారు పనితీరుపై ప్రజలు చాలా ఆగ్రహంగా ఉన్నా రన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఈ సారి అవకాశం ఇద్దామనే గట్టి పట్టుదలతో ప్రజలు నిర్ణ యం తీసుకున్నారని దీపక్ జాన్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్, శేఖర్, బషీర్, రజనీ కాంత్, షరీఫ్, అజీజ్, హమామూద్, నజీర్, ఇలియాస్ పాల్గొన్నారు.

డిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలి

ఈనెల 15, 16, 17వ తేదీలలో మహబూబ్ నగర్ లో సదస్సు

డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజామంటలు): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలనీ డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌లు కోరారు. ఈనెల 15,16,17 మూడు రోజుల పాటు వివిధ అంశాలపై పేరొందిన మేధావులు, వక్తలచే ఉపన్యాసాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి జరగాల్సిన మహాసభలు కోవిడ్ కారణంగా 3 సంవత్సరాలు ఆలస్యంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ మహాసభల మొదటి రోజు భగత్ సింగ్ అల్లుడు ప్రొ.జగ్ మోహన్ సింగ్ సభల ను ప్రారంబీస్థారని తెలిపారు. ఈ మహాసభల్లో కేవలం విద్యా రంగానికి సంబంధించిన అంశాలే కాకుండా, వ్యవసాయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల తో పాటు 9 సామాజిక అంశాలపై ఉపాధ్యాయులు చైతన్యం పెంపొం దించుకొని, జ్ఞాన సముపార్జన పెంపొం దించుకొని తద్వారా సమాజానికి ఉపాధ్యాయులు దిక్సూచిగా ఉండడానికి దోహ దపడతాయని డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ భావించి సదా స్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలు దస రా సెలవుల్లో ఉండడం వల్ల ఉపాధ్యాయులు హాజరు కావ డానికి సెలవు పెట్టుకోవాలన్న ఇబ్బంది కూడా లేనందున జగిత్యాల జిల్లా నుండి ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో మహబూబ్ నగర్‌లో జరుగనున్న డిటిఎఫ్ రాష్ట్ర మహాసభ లకు హాజరై విజయవంతం చేయాలని డిటిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన రాంరెడ్డి, నరేందర్ లు కోరారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరిన 200 మంది

గౌడ సంఘం, మైనార్టీ, ఇతర వర్గాల యువకులు

జగిత్యాల అక్టోబర్ 13 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ 19వ వార్డు జంబీ గద్దె కి చెందిన 200 మంది గౌడ సంఘం, మైనార్టీ, ఇతర వర్గాల యువకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితు లై బిఆర్ఎస్ పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జగిత్యాల అభివృద్ధి. ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల అభివృద్ధి పై,రాష్ట్ర ఏర్పాటు తర్వాత జగిత్యాల అభివృద్ధి పై ఒకసారి చర్చ చేయాలని అన్నారు. యువకులకు, మహిళలకు, వృద్ధులకు అన్ని వర్గాల ప్రజలకు కెసిఆర్ అంటే ఒక భరోసా అని అన్నారు. మరోసారి అవకాశం ఇవ్వాల ని అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరారు. ఈ కార్యక్రమ ంలో లైబ్రరీ చైర్మెన్ డా చంద్ర శేకర్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, గట్టు సతీష్, కౌన్సిలర్ లు ముస్కు నారాయణ రెడ్డి, క్యాదాసు నవీన్, పంబాల రామ్ కుమార్,పట్టణ ఉప అధ్యక్షులు ఓల్లేం మల్లేశం, సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ అలిశెట్టి వేణు నాయకులు రంగు మహేష్, రామ కృష్ణ, రాగుల రాజు, రాజ్ కుమార్, మతీన్, గాజుల ప్రతాప్ గౌడ్, క్యాదాసు నాగయ్య, అనిల్, కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, యూత్ ఉప అధ్యక్షులు పవన్ గౌడ్, నూకపల్లి రాజన్న, ప్రసాద్ గౌడ్, అమీన్, మొసిన్, అతెమ్మధ్ ఉల్ హక్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత కారణాలతో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేసిన గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన 11వ వార్డు సభ్యుడు గురిజేల బుచ్చిరెడ్డి

మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంను

ప్రారంభించిన మౌలానా షఫి నద్వి

కోరుట్ల అక్టోబర్ 13 (ప్రజామంటలు): పట్టణంలో శుక్రవారం మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంను ప్రారంభించిన మౌలానా షఫి నద్వి , అధ్యక్షుడు అన్వర్ సిద్ధిఖీ, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికెయులు, ప్రెస్ క్లబ్ ఉపా అధ్యక్షుడు సలీం ఫారుఖీ, ఎండీ మబీన్, ముస్వ వీర్, మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్ధిఖీ, ప్రధాన కార్యదర్శి మిర్జా ముక్రం బేగ్, ఉపాధ్యక్షులు చాంద్, ఖలీల్ , ట్రెజర్ ఎండీ సలావుద్దీన్, రిపోర్టర్స్, రిహాన్, ఎస్.కె. సాదిక్, ఎండీ ముజిహిద్, వాసీక్ ఉల్ రెహమాన్, ఎండీ నజీబ్, ఎంఎ వాజిద్, మొహమ్మద్ మసీయేద్దీన్, పాల్గొన్నారు.

సిగరేట్ షేర్ చేసుకోలేదని స్నేహితుడి దారుణహత్య

ఉదయ్‌పూర్,అక్టోబర్13: మద్యం మత్తులో తామ ఎంతటి దారుణానికి పాల్పడుతున్నారో తెలియలేదు. స్నేహితుడిని పొడిచి చంపారు. సిగరేట్ షేర్ చేసుకోలేదనే చిన్న కారణంతో ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన రాజస్థాన్ లోని ఉ దయ్‌పూర్‌లో చోటు చేసుకుంది.ఈ కేసులో ప్రధాన నిందితుడు జై అలియాస్ జితేంద్రను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడు రోహిత్, అతని స్నేహితులు జై, సుమిత్ సింగ్‌లతో కలిసి మద్యం సేవించాడు. రోహిత్ సిగరేట్ తాగే సమయంలో తమకు ఇవ్వాల్సిందిగా జై కోరాడు. రోహిత్ ఇవ్వకపోవడంతో జై, సుమిత్ ఇద్దరు కలిసి దాడి చేసి కత్తితో పొడిచి చంపారు.

8వ స్థానానికి ముగ్గురి మధ్య తీవ్రమైన పోటీ

ప్రపంచకప్‌లో భారత్ తదుపరి మ్యాచ్ పాకిస్థాన్‌తో జరగనుంది. ఈ మ్యాచ్ అక్టోబర్ 14, శనివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. భారత్, పాకిస్థాన్‌లు తమ తొలి 2 మ్యాచ్‌లు గెలిచి, అహ్మదాబాద్ గడ్డపై తలపడేందుకు సిద్ధమయ్యాయి. భారత్ తన రెండో మ్యాచ్‌లో రవిచంద్రన్ అశ్విన్ స్థానంలో శార్దూల్ ఠాకూర్‌కు ఆడే అవకాశం ఇచ్చింది. అయితే, చాలామంది క్రికెట్ నిపుణులు మాత్రం మహ్మద్ షమీకి కూడా అవకాశం ఇవ్వవచ్చని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో పాక్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ ప్లేయింగ్ కాంబినేషన్ ఏంటన్న చర్చలు మొదలయ్యాయి. టీమ్ ఇండియాలో 8వ స్థానం కోసం ముగ్గురు పోటీదారులు ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ షమీ రూపంలో రోహిత్ శర్మకు పెద్ద చిక్కొచ్చిపడింది. వీరిలో ఎవరికి అవకాశం ఇస్తారో టాస్ తర్వాత మాత్రమే తెలుస్తుంది. మహ్మద్ షమీ ఇప్పటివరకు పాకిస్థాన్‌తో మొత్తం 3 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను మొత్తం 28 ఓవర్లు బౌలింగ్ చేసి 107 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 5 వికెట్లు తీయడంలో విజయవంతమయ్యాడు. అయితే, అతని అత్యుత్తమ బౌలింగ్ ఫిగర్ 35 పరుగులకు 4 వికెట్లు తీయడం. కాబట్టి, షమీకి పాకిస్తాన్‌తో జరిగిన వన్డే ఫార్మాట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు అని తెలుస్తోంది. అయితే, ఐపీఎల్‌లో అహ్మదాబాద్ పిచ్ అతనికి హోమ్ పిచ్. ఐపీఎల్ 2023లో, షమీ అత్యధికంగా 28 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్‌ను గెలుచుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న సంగతి తెలిసిందే. అందువల్ల షమీకి అహ్మదాబాద్‌లోని పిచ్‌పై పూర్తి అవగాహన ఉంది. అది పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ఆడటానికి కారణం కావచ్చు. నరేంద్ర మోడీ స్టేడియం బౌండరీ కొంచెం పెద్దది కాబట్టి రవిచంద్రన్ అశ్విన్‌తో పాటు రోహిత్ శర్మ బరిలోకి దిగివచ్చిన తెలుస్తోంది.

డబ్బుకు ఆశపడి ఓటును అమ్ముకోకండి

బీ ఎస్ పి హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జి మారేపల్లి మొగిలయ్య

జమ్మికుంట అక్టోబర్ 13 (ప్రజామంటలు): బహుజన సోదర సోదరీమణులారా.. మిత్రులారా మన వద్ద ఉన్న ఓటు హక్కు వెలగట్టలేనిది. అట్టి ఓటును వాడు ఇచ్చే డబ్బులకు అమ్ముకొని భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అంటూ బీ ఎస్ పి హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జి మారేపల్లి మొగిలయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకోసారి ఓటును అమ్ముకొని అవస్థ పడుతున్నాము.ఓటు వేసి తర్వాత వాడేం చేయలేదు. వీడేం చేయలేదనే బదులు మనం వాడి దగ్గర డబ్బులు ఎందుకు తీసుకోవాలి అనే ప్రశ్న వేసుకోండి డబ్బు తీసుకుంటే లొంగిపోయినట్టే కదా. అందుకే 99 శాతం ఉన్న మనం బీసీ ఎస్సీ ఎస్టీలు మనమంతా శూద్రులము డబ్బు తీసుకొని పెద్ద కులస్తులకు ఓట్లు వేసి అడుక్కుంటున్నాం తప్పు మనది మనం ఓట్లేసి కుల సంఘాలు పెట్టుకొని వారిపై పోరాటం చేయడం మన అవివేకం. మనం రాజకీయ చైతన్యమై మాన్యవర్ కాన్సీరామ్ గారు చెప్పిన వెనుక బడ్డ కులాలు ఒక్కటై ఏనుగు గుర్తును గెలిపించుకోవాలి. నేటి పాలకుల వల్ల భారత రాజ్యాంగం రద్దయ్యే ప్రమాదం ఉంది. అప్పుడు ఎన్ని ఉద్యమాలు చేసినా లాభం ఉండదు అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అర్ధరాత్రి వరకు తనిఖీలు నిర్వహించిన అధికారులు

భీమదేవరపల్లి అక్టోబర్ 13 (ప్రజామంటలు): రానున్న శాసనసభ ఎన్నికల పురస్కరించుకొని మండలంలోని ముల్కనూర్, ముత్తారం, కొత్తకొండ తదితర గ్రామాలలో ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, ఎస్సై సాయిబాబు నేతృత్వంలో అర్ధరాత్రి వరకు తనిఖీలు నిర్వహించారు. గురువారం ముల్కనూర్ బస్టాండ్, కొత్తకొండ దేవస్థానం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ గ్రామాల్లో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ ప్రజలు ఉండాలని తెలిపారు. అదేవిధంగా గతంలో రాసిన గోడలపై ఎన్నికల ప్రచార గుర్తులను గ్రామపంచాయతీ సిబ్బందిచే తొలగించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల ఉత్తమ ఆటగాడిగా

శుభ్‌మాన్ గిల్

ప్లేయర్ ఆఫ్ ది మంత్' ప్రకటించిన ఐసీసీ

సెప్టెంబర్ 2023కి సంబంధించి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'ని ఐసీసీ ప్రకటించింది. ఈసారి శుభ్‌మాన్ గిల్‌ను ఈ నెల ఉత్తమ ఆటగాడిగా ఎంపిక చేశారు. సహచర ఆటగాడు మహ్మద్ సిరాజ్, ఇంగ్లండ్ ఓపెనర్ డేవిడ్ మలన్‌లను పక్కకు నెట్టి శుభ్‌మాన్ ఈ టైటిల్‌ను సాధించాడు. సెప్టెంబర్ నెలలో గిల్ అద్భుతమైన బ్యాటింగ్ సగటు 80తో 480 పరుగులు చేశాడు. సెప్టెంబర్‌లో ఆడిన ఆసియా కప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఆసియా కప్‌లో.. అతను 75.5 బ్యాటింగ్ సగటుతో 302 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లలో గిల్ 178 పరుగులు చేశాడు. సెప్టెంబరులో గిల్ రెండు సెంచరీలు చేశాడు. ఆసియా కప్‌లో బంగ్లాదేశ్‌పై సెంచరీ, రెండో వన్డేలో ఆస్ట్రేలియాపై రెండో సెంచరీ సాధించాడు. అంతేకాకుండా.. మూడు అర్ధ సెంచరీలు కూడా చేశాడు. సెప్టెంబరులో ఆడిన 8 ఇన్నింగ్స్‌ల్లో అతను కేవలం రెండుసార్లు మాత్రమే 50 పరుగుల కంటే తక్కువ పరుగులకే ఔటయ్యాడు.ఇప్పటి వరకు శుభ్‌మాన్ గిల్ వన్డే రికార్డు అద్భుతంగా ఉంది. 24 ఏళ్ల శుభ్‌మన్ 35 వన్డేల్లో 66.1 బ్యాటింగ్ సగటుతో 1917 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ కూడా 102.84. ప్రస్తుతం అతను బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్-2 ర్యాంక్‌లో ఉన్నాడు. ప్రస్తుతం గిల్.. డెంగ్యూ నుండి పూర్తిగా కోలుకోకపోవడంతో 2023 ప్రపంచ కప్‌లో టీమిండియా తరపున మొదటి రెండు మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. అక్టోబరు 14న జరిగే భారత్-పాకిస్థాన్ ప్రపంచకప్ మ్యాచ్‌లో ఓపెనింగ్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు.

తిలక్ వర్మకు కెప్టెన్సీ బాధ్యతలు

టీమిండియా యువ క్రికెటర్, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ బంపరాఫర్ కొట్టేశాడు. ఏకంగా కెప్టెన్‌గా ప్రమోషన్ పొందాడు. దేశవాళీ జాతీయ టీ20 క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పాల్గొనే హైదరాబాద్ జట్టును తిలక్ ముందుండి నడిపించనున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పాల్గొనే హైదరాబాద్ జట్టును తాజాగా హెచ్‌సీఏ అధికారులు ప్రకటించింది. హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా తిలక్ వర్మను ప్రకటించారు.ప్రస్తుతం తిలక్ వర్మ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇటీవలే ముగిసిన ఆసియా క్రీడలు 2023లో తిలక్ రాణించాడు. అంతకుముం?దు వెస్టిండీస్ సిరీస్‌లో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ జట్టు కెప్టెన్సీ బాధ్యతలను హెచ్‌సీఏ తిలక్‌కు అప్పగించింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ అక్టోబర్ 16 నుంచి ఆరంభం అవుతుంది. ఈ టోర్నీలో టీమిండియా వెటరన్ ప్లేయర్స్ అజింక్య రహానే, భువనేశ్వర్ కుమార్ సహా.. యువ ఆటగాళ్లు రింకూ సింగ్, ఉమ్రాన్ మాలిక్ పాల్గొననున్నారు.

హైదరాబాద్ టీ20 జట్టు:

తిలక్ వర్మ (కెప్టెన్), సీవీ మిలింద్ (వైస్ కెప్టెన్), తన్మయ్ అగర్వాల్, రాహుల్ సింగ్, రాహుల్ బుద్ధి, రాహుల్ రాధేశ్, రోహిత్ రాయుడు, చందన్ సహని, భవేశ్ సేథ్, రవితేజ, రక్షణ్ రెడ్డి, సంకేత్, తనయ్ త్యాగరాజన్, అనికేత్ రెడ్డి, షౌసక్ కులకర్ణి, అమన్ రావు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం బతుకమ్మ

ప్రగతి ప్రిన్సిపాల్, బాలె శేఖర్

రాయికల్ అక్టోబర్ 13 (ప్రజామంటలు): పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు, తల్లులు, ఉపాధ్యాయ బృందము సంప్రదాయం ఉట్టిపడే విధంగా దుస్తులను ధరించి బతుకమ్మ ఆటపాటలతో, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాల.. బంగారు బతుకమ్మ ఉయ్యాల అంటూ పాట పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ దేశంలోనే పూలతో నిర్వహించే ఏకైక పండుగ తెలంగాణ బతుకమ్మ సంబరాలని, 9 రోజులు ప్రకృతిలోని తీరొక్క పూలతో నిర్వహించే పండగే బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం బతకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనల పేరుతో వేదింపులు సరికాదు

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సనత్ నగర్ అక్టోబర్ 13 (ప్రజామంటలు): ఎన్నికల నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయడంలో తప్పులేదు... కానీ నిబంధనల పేరు చెప్పి వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. నగరానికి చెందిన స్వర్ణ కారులే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి ఇక్కడకు వచ్చి స్థిరపడి (జ్యువెల్లరీ) వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారి పట్ల నిబంధన ల వంకతో అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వ్యాపారులు ఎంతో ఆందోళన, ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయకుండా వ్యవహరించాలని మంత్రి శ్రీనివాస్ యాదవ్ కోరారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం: మంత్రి తలసాని

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మూడోసారి బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో అమీర్ పేట డివిజన్ సుప్రభాత్ నగర్ కు చెందిన రాజేష్, హరీష్ ల నాయకత్వంలో పలువురు మంత్రి సమక్షంలో బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నే అనేక అభివృద్ధి పనులు జరిగి ప్రజా సమస్యలు పరిష్కరమైనాయని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి గా నిలిచిందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన అనేకమంది బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరురుతున్నారని అన్నారు. పార్టీలో కిరణ్ కుమార్, శ్రీనివాసనాయుడు, వర్మ, మోహన్, ఆది కేషవనాయుడు, శ్రవణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్, జిత్తు తదితరులు ఉన్నారు.

ఎవరు ఆధిపత్యం చెలాయిస్తారు?

వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా నేడు మెగా సమరం జరగనుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్ జట్లు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ హైఓల్టేజ్ మ్యాచ్ కోసం ఇరు దేశాల అభిమానులే కాకుండా.. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ఫాన్స్ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఎప్పటిలానే భారత్ బ్యాటింగ్, పాకిస్తాన్ బౌలింగ్ మధ్య సమరం జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ షహీన్ షా ఆఫ్రిది ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. వీరిద్దరిలో ఎవరు ఆధిపత్యం చెలాయిస్తారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. జస్ప్రీత్ బుమ్రా, షహీన్ షా ఆఫ్రిదిలలో అత్యంత ప్రమాదకరం ఎవరనే దానిపై భారత మాజీ క్రికెటర్, ఢిల్లీ బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ స్పందించారు. బుమ్రా డేంజరస్ బౌలర్ అని పేర్కొన్నారు. 'చెన్నై పిచ్ మీద ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ మార్ష్‌ను జస్ప్రీత్ బుమ్రా ఔట్ చేసిన విధానం అద్భుతం. అఫ్గాన్ ఓపెనర్ ఇబ్రహీం జాద్రాన్‌ను కూడా అదే రీతిలో బోల్తా కొట్టించాడు. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర బౌలర్‌గా బుమ్రానే' అని గౌతీ స్టార్ స్పోర్ట్స్‌లో అన్నారు. 'జస్ప్రీత్ బుమ్రా, షహీన్ షా ఆఫ్రిదిలను పోలుస్తూ చాలా మంది విశ్లేషణలు చేస్తున్నారు. ఇద్దరి బౌలింగ్‌లో చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. ప్రతి దశలోనూ బంతితో అద్భుతాలు చేసే బౌలర్ చాలా అరుదుగా ఉంటారు. కొందరు బౌలర్లు కొత్త బంతితో లేదా డెత్ ఓవర్లలో బాగా బౌలింగ్ చేస్తారు. అయితే బుమ్రా కొత్త బంతి లేదా పాత బంతితో మిడిల్ ఓవర్లలో కూడా అదే ప్రభావాన్ని చూపుతాడు. బంతి కొత్తదా? పాతదా?.. ఏ ఓవర్ అనేది అతడికి అనవసరం. అయితే షహీన్ ఆఫ్రిదిలో ఈ లక్షణాలు లేవు. అందుకే బుమ్రా అత్యంత ప్రమాదకరం' అని గౌతమ్ గంభీర్ వివరణ ఇచ్చారు.

అరుదైన ఘనత సాధించిన కివీస్ బౌలర్

2023 వన్డే ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ చారిత్రాత్మక వికెట్ తీశాడు. తొలి ఓవర్ తొలి బంతికే బంగ్లాదేశ్ ఓపెనర్ లిటన్ దాస్ క్యాచ్ పట్టాడు. ఈ వికెట్‌తో ట్రెంట్ బౌల్ట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ తొలి బంతికే వికెట్ తీసిన తొలి న్యూజిలాండ్ బౌలర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ప్రపంచకప్‌లో ట్రెంట్ బౌల్ట్ ఆధిపత్యం కొనసాగుతోంది. బౌల్ట్ ఇప్పటివరకు వన్డే ప్రపంచకప్‌లో 22 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 23.21 సగటుతో 41 వికెట్లు తీసుకున్నాడు. అంతేకాకుండా 4.62 ఎకానమీ వద్ద పరుగులు ఇచ్చాడు. మొత్తం 19 మెయిడెన్ ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒక్కసారి 5 వికెట్లు కూడా తీశాడు. బౌల్ట్ న్యూజిలాండ్ తరఫున మూడు ఫార్మాట్‌లు ఆడుతాడు. ఇప్పటి వరకు 78 టెస్టులు, 106 వన్డేలు, 55 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 27.49 సగటుతో 317 వికెట్లు, వన్డేల్లో 23.85 సగటుతో 198 వికెట్లు, టీ20 ఇంటర్నేషనల్స్‌లో 22.25 సగటుతో 74 వికెట్లు తీశాడు. వరల్డ్ కప్ 2023లో భాగంగా.. ఈరోజు 11వ మ్యాచ్ చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ విజయం సాధించగా.. బంగ్లాదేశ్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచి, ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. ఇప్పుడు ఇరు జట్లు మూడో మ్యాచ్ ను ఆడుతున్నాయి.

ఒలింపిక్స్‌లో క్రికెట్‌కి ఆమోదం

లాస్‌ఏంజెల్స్ గేమ్స్ నుంచి ప్రారంభం

ఎన్నాళ్ల నుంచో చర్చలో ఉన్న ఒలింపిక్స్‌లో కిక్రెట్ చేరిక అంశం ఖరారైంది. 2028 లాస్ ఏంజిల్స్ లో జరగనున్న ఒలింపిక్స్ గేమ్స్ నుంచి క్రికెట్ ను కూడా చేర్చడానికి ఇంటర్నేషనల్ ఒలింపిక్స్ కమిటీ శుక్రవారం ఆమోదం తెలిపింది. క్రికెట్‌ని లాస్ ఏంజెల్స్ లో జరిగే 2028 ఒలింపిక్స్ గేమ్స్‌లో చేర్చడానికి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఆమోదించింది, ముంబైలో జరిగిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలోని రెండో రోజు తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. బేస్ బాల్/సాఫ్ట్ బాల్, ఫ్లాగ్ ఫుట్ బాల్, స్క్వాష్, లాక్రోస్‌తో పాటు కొత్తగా చేర్చిన మరో 5 క్రీడల్లో క్రికెట్ కూడా ఉందని ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాచ్ తెలిపారు. క్రికెట్‌ని కూడా చేర్చాలనే లాస్ ఏంజెల్స్ నిర్వాహకులు ప్రతిపాదనను ఐఓసీ ఆమోదించిందన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com